వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 10, ఆగష్టు 2022 16 పేజీలు


2వ పేజీలో...

## జాతీయ సమైక్యతను వెలుగెత్తి చాటాలి

-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# తూర్పులో నేతల మధ్య మాటల యుద్ధం



వరంగల్, ఆగష్టు 09, ప్రభాతవార్త

టీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రాజీనామాతో సవాళ్లు, ప్రతి సవాళ్లతో వరంగల్ తూర్పులో రాజకీయవైరం రాజుకుంటోంది. అధికార పార్టీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పై పలు ఆరోపణలు చేస్తూ అసమ్మతి నేతగా ఇటీవలే టీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు అనుచరులు పోస్టర్లు అంటించడం రాజకీయ చర్చకు దారితీస్తోంది. నన్నపునేని నరేందర్ ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేసి ఎన్నికల కు రావాలని పేర్కొంటూ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అను చరులు నగరంలోని వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి, శివానగర్, ఇసుక అడ్డా, వరంగల్ బీట్ బజార్‌తో పాటు అనేక ప్రాంతాల్లో ఎమ్మెల్యేకు సవాల్ విసురుతూ పోస్టర్లు అంటించడం గమనార్హం.

- నేతల నడుమ వైరల్‌గా మారిన మాటల తూటాలు
- నాడు బ్యానర్లు, నేడు పోస్టర్లతో తూర్పులో వేడెక్కిన రాజకీయం
- రాజీనామా సవాళ్లతో రాజుకున్న రాజకీయ దుమారం
- ప్రదీప్ రావు రాజీనామాతో తూర్పులో మారుతున్న సమీకరణాలు

2 లో..


2 లో..

## క్విట్ ఇండియా స్ఫూర్తితో.. పాదయాత్ర

- త్యాగాలు కాంగ్రెస్‌వి... బోగాలు బీజేపీ, టీఆర్ఎస్‌వి
- బీజేపీ దేశభక్తిని గురించి మాట్లాడటం విడ్డూరం
- కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క

ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :

త్యాగాలు కాంగ్రెస్ పార్టీవి, బోగాలు మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు ఆమె క్విట్ ఇండియా స్ఫూర్తితో ములుగు గట్టమ్మ దేవాలయం నుండి మేడారం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె పాదయాత్ర ములుగు చేరిన తరువాత మహాత్మ గాంధీ విగ్రహా నికి పూలమాల వేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బీజేపీ ఎన్నడూ జాతీయ జెండాను ఎగరేయకుండా ఇప్పుడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆమె తెలిపారు. 135 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ మనకు తెలంగాణ తెలంగాణ

## రూ. 55.5లక్షల విలువైన.. ఎండు గంజాయి పట్టివేత

నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త

పట్టణంలోని పాఖాల సెంటర్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో 550 కిలోల ఎండు గంజాయిని మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ డీసీపీ వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. భద్రాచలం నుండి నారాయణకేడు జిల్లాకు ఎండు గంజాయిని తరలిస్తున్నారనే


2వ పేజీలో...


2వ పేజీలో...

## దేశభక్తిని చాటేలా వేడుకలు నిర్వహించాలి

-75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై కలెక్టర్ భవేశ్ మిశ్రా



## మహాత్మ గాంధీ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్..గోపి

వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 09, ప్రభాతవార్త

75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రూపొందించిన గాంధీ చిత్రాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని 11 థియేటర్లలో తిలకించడానికి 3,851 మంది విద్యార్థులు, జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఎస్2లోని స్క్రీన్ 1లో విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ శ్రీ వాత్సవను జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి,

2వ పేజీలో...



## తూర్పులో నేతల మధ్య మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

తన బర్త్‌డే సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావును ఉద్దేశించి నన్నపునేని చేసిన పరుష వ్యాఖ్యలపై ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఆయన అనుచరులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఈ నెల 7న టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్న సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రదీప్‌రావు దమ్ముంటే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలంటూ ఎమ్మెల్యేకు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఈ సవాల్ స్వీకరించేందుకు ఈ నెల 10వరకు డెడ్‌లైన్ కూడా విధించారు. సవాల్‌ను స్వీకరించేందుకు కావాలంటే మరోపది ర ఓజులు కూడా ఎమ్మెల్యేకు ఇస్తానంటూ తాను ఏ పార్టీ నుంచి కాకుండా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని, తనపై గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని తెలిపారు. ఈ సవాల్ విసిరి మూడు రోజులు కావస్తున్నా ఎమ్మెల్యే నన్నపునేని నుంచి స్పందన లేకపోవడంతో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అనుచరులు ఆగస్టు 10 సవాల్ పేరుతో వాల్ పోస్టర్లను అంటిస్తూ వినూత్న ప్రచారానికి తెరలేపారు.

### వాల్‌పోస్టర్ సారాంశం...

నాడు కాళ్ళ వేళ్ల పడ్డ నువ్వు ఈ రోజు స్థాయి మరిచి మాట్లాతున్న ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రా.. ఏ పార్టీకి సంబంధం లేకుండా ఇండి పెండెంట్‌గా పోటీ చేసే దమ్ము నాకుంది ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు ఉందని ఆగస్టు 10 వరకు గడువిస్తున్నాం ఓరుగల్లు గడ్డమీద పుట్టిన బిడ్డగాపౌరుషం ఉంటే సవాల్ స్వీకరించు లేదు చేతకాదు అంటే బహిరంగంగా క్షమాపణచెప్పు బుద్ధిలేని (నన్నపనేని) నరేందర్ అంటూ వేసిన వాల్‌పోస్టర్‌లో చర్చనీయాంశంగా మారింది.

### ముందస్తు వ్యూహమేనా..

ఎర్రబెల్లి ప్రదీప్ రావు వ్యూహ ప్రతివ్యూహాలు వ్యక్తిగతమా లేక ఓ జాతీయపార్టీలో చేరుతున్నారని ప్రచారంలో భాగంగా ఆడిస్తున్నరాజకీయ చదరంగమా అన్నది మేధావుల ఆలోచన. ఇదిలా ఉంటే మధ్యంతర ఎన్నికలు ప్రజలపై భారమంటున్న వారుకొందరైతే బై ఎలక్షన్లు వస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మరికొందరు నెటిజెన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సంఘటనతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నన్నపునేని అనుచరుల మధ్య రాజకీయ విభేధాలు తారాస్థాయికి చేరడం ప్రత్యక్షంగా కనిపిస్తున్న వాతావరణం.

## దేశభక్తిని చాటేలా వేడుకలు నిర్వహించాలి

**భూపాలపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త**

దేశభక్తిని పెంపోందించేలా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. మంగళవారం ఇల్లందు క్లబ్‌హౌజ్‌లో వేడుకల నిర్వహ ణపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగురవేయాలని, అందుకు ఉచితంగా జండాలను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 8 నుండి 22 వరకు గ్రామ, మండల, పట్టణ స్థాయిలో వజ్రోత్సవాలను ఘనంగా జరపాలని సూచించారు. 8వ తేదిన సీఎం కేసిఆర్ వేడుకలను ప్రారంభించటం జరుగుతుందని, 9వ తేదీన జిల్లాలో వేడుకలను ప్రారంభించి ప్రతి ఇంటిపై జండా ఎగురవేయాలని, మున్సిపాలిటిలోని వార్డులో అందరి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 11వ తేదిన ఫ్రీడం రన్, 12న జాతీయ సమైక్యత రక్షా భంధన్, 13న జాతీయ జండాలు ప్లేకార్డులతో ర్యాలీ, 14న నియోజక వర్గాల్లో కళాకారుల ప్రదర్శన, తెలంగాణ సాంస్కృతిక సారదులతో పలు కార్యక్రమాల నిర్వహణ, అంబేద్కర్ సెంటర్‌లో దీపాల ప్రదర్శన, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శకటాల ప్రదర్శన, అధికారులకు సర్టిఫికెట్‌ల పంపిణీ, 16న సామూహిక జాతీయ గీతాలాపన, కవి సమ్మేళనం, 17న రక్తదాన శిభిరాల నిర్వహణ, 18న ఫ్రీడం రన్ పేరున మీడియా, ఉద్యోగుల పోలీస్ సిబ్బంది కలసీ క్రీడలు, 19న ఆసుపత్రిలో వృద్ధాశ్రమంలలో పండ్లు పంపిణీ, 20న మహిళలకు రంగోలి పోటీలు, 21న గ్రామ, మండల, పురపాలక, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు, ఇట్టి కార్యక్రమాలను శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని సూచించారు. 1997లో స్వర్ణోత్సవాలను నిర్వహించుకోవటం జరిగిందని, ఇప్పుడు వజ్రోత్సవాలు నిర్వహించుకోవటం జరుగుతుందన్నారు. భారతదేశం అన్ని రంగాల్లో ముందున్నదని ప్రపంచ దేశాలకు దీటుగా ఎదుగుతుందని, ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే అందుకు స్వాతంత్ర్యం కోసం బలిదానాలు చేసిన వారి గొప్పదనం అని అన్నారు. వజ్రోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 1 లక్ష జాతీయ జండాలను ఎగురవేయాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 50 వేలు వచ్చాయని, మున్సిపాలిటీలో 7 వేల జాతీయ పతాకాలు ఎగురవేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు జండాను ఎగురవేసే క్రమంలో కోడ్ ఉల్లంఘన చేయరాదని సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ హరిబాబు, కమీషనర్ బిర్రు శ్రీనివాస్ పాల్గోన్నారు.

## క్విట్ ఇండియా స్పూర్తితో పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

స్వరాష్ట్రం కలనెరవేర్చింది కాంగ్రేస్ పార్టీ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అన్ని మేమే చేశామని చెబుతూ ప్రజలను దోపిడి చేస్తున్నాయని ఆమె అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో జాతీయ జెండాను ఎగురవేయడానికి నిరాకరించిన బిజెపి జెండాను వాట్సాప్ డిపిగా పెట్టుకోమనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కుల, మత, వర్గ, లింగ వివక్షలు లేకుండా ఆర్థిక, సామాజిక వివక్షలు కొనసాగకుండా మానవత విలువలతో బ్రతుకుతూ ప్రతి ఒక్కరు గౌరవ మర్యాదలతో ఉన్నప్పుడే నిజమైన దేశభక్తని ఆమె తెలిపారు. 8 ఏండ్ల బిజెపి పాలనలో ఒక్క విజయవంతమైన సంక్షేమ పథకం లేదని, నోట్ల రద్దుతో నల్ల ధనాన్ని వెనక్కు తీసుకొని వచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆమె ఆవేదన చెందారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెంచడంతో పాటు ప్రతి వస్తువుపై జిఎస్‌టి వేస్తూ ప్రజలను బిజెపి ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ కంపెనీల యజమానులు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తూ పేద రైతుల దగ్గర పంట రుణాన్ని సవాలు చేస్తుందని సీతక్క తెలిపారు. ఆదివాసీలు పోడు చేసుకున్న భూములకు పట్టాలివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని అన్నారు. ములుగు జిల్లాకు మంజూరైన గిరిజన యూనివర్శిటి, మెడికల్ కాలేజీలను వెంటనే ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు. ములుగు నియోజకవర్గం కోసం అభివృద్ధి నిధులు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె కోరారు. సిఎం కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించారని చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఏక కాలంలో పంట రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు, ఇంటికో ఉద్యోగం, ప్రతి మండలంలో 100 పడకల ఆసుపత్రి, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు పెంపు లాంటి పథకాలను అమలు చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో టిపిసిసి అధికార ప్రతినిధి వరళిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, కా ంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, క్శిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, సర్పంచులు తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాశ్, రేగ కళ్యాణి, పారిజాతం వెంకటస్వామి, పిఏసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్లు బొక్క సత్తిరెడ్డి, మర్రి రాజు కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జగ్గన్నపేటకు చేరుకున్న మహా పాదయాత్ర...

సీతక్క చేపట్టిన మహా పాదయాత్ర గట్టమ్మ వద్ద ప్రారంభమై ములుగు, మదనపల్లి మీదుగా జగ్గన్నపేటకు చేరుకుంది. సీతక్క పాదయాత్రలో భాగంగా ఆయా గ్రామాలకు చేరుకోగా ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## రూ. 55.5లక్షల ఎండు గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి..)

సమాచారం మేరకు పట్టణంలోని పాఖాల సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా గూడ్స్ ట్రాలీలో వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి ప్రశ్నిస్తుండగా వారు పాఖాల కొత్తగూడ వైపు వాహనంతో పాటు పారిపోతున్నారు. వారిని వెంబడించి గ్యాస్ కంపెని వద్ద అడ్డగించగా అందులో ఒక వ్యక్తి పారిపోగా మరొక వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు. అతనిని విచారించగా తన పేరు వర్యా హనుమనాయక్ తమ గ్రామం నారాయణకేడు జిల్లా పిప్రి గ్రామం అని తెలిపారు. తన స్నేహితుడు మారుతితో కలిసి భద్రాచలం ఏరియాలో ఎండు గంజాయిని తీసుకొని నారాయణకేడుకు తరళిస్తున్నట్లు తెలిపారు. వాహనంలోని గంజాయిని పరిశీలించగా 278 ప్యాకుట్టు ఉన్నాయని అందాద 550 కిలోలు ఉంటుందని దీని విలువ రూపాయలు 55లక్షల 50వేలు ఉంటుందని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏసిపి సంపత్‌రావు, సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐలు ఎ. సురేష్, రవీందర్, కానిస్టేబుళ్లు కలిమోద్దిన్, సునిల్, రవిలు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను వెలుగెత్తి చాటాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జాతీయ సమైక్యత భావాన్ని ప్రతీ ఒక్కరిలో నిలిపేందుకు ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం జనగామజిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో మంత్రి పాల్గొని జాతీయ పతాకాలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ సమైఖ్యత భావాన్ని ప్రతి ఒక్కరి మదిలో నాటింప చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన స్వతంత్ర భారత వజ్రోత్సవాలను జిల్లాస్థాయినుంచి గ్రామస్థాయి వరకు విభిన్న కార్యక్రమాలు రూపొందించినందున ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలన్నారు. జాతీయ పతాకాన్ని ఇంటింటా ఎగురవేస్తూ జాతీయ సమైక్యతను చాటాలన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలను సమన్వయంతో చేపడుతామని, గ్రామస్థాయిలో జాతీయ సమైక్యత భావాన్ని ప్రతీ ఒక్కరిలో నిలిపేందుకు అంకితభావంతో కృషిచేస్తున్నామన్నారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జిల్లాలోని అన్ని సినిమాహాల్స్‌లో గాంధీ చలనచిత్రం ప్రదర్శింప చేస్తున్నామని విద్యార్థులు తిలకించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకుముందు జిల్లాకేంద్రంలోని దేవి థియేటర్‌లో ప్రదర్శనకు సిద్ధంగా ఉన్న గాంధీ చలనచిత్రాన్ని మంత్రి కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. అంతేగాక విద్యార్థులతో కలిసి మంత్రి తిలకించారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, జడ్పీటీసీలు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జాతీయతా భావాన్ని ప్రజల్లోకి ఎక్కువగా తీసుకెళ్లాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో ప్రజలను ప్రభావంతులను చేస్తూ ఎక్కువగా పాల్గొనెలా చేసి జాతీయత భావాన్ని విస్తృతంగా ప్రతీ ఒక్కరి చెంతకు తీసుకెళ్లుతామని జిల్లాకలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఉన్నతాధికారులకు నివేదించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ఏర్పాట్లను హైదరాబాద్ నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య వివరిస్తూ 50వేల జాతీయ పతాకాలు జిల్లాకు వచ్చాయని, వాటిల్లో పదివేల జాతీయ పతాకాలను పంపిణీ చేయడం జరిగిందని, మరో లక్ష జాతీయ పతకాలు జిల్లాకు రానున్నాయన్నారు. జిల్లాలోని ఐదు సినిమాహాల్స్‌లో గాంధీ చలన చిత్రం ప్రదర్శింపబడుతున్నదని, సుమారు 2వేల మంది కిపైగా విద్యార్థులు తిలకిస్తున్నట్లు తెలిపారు. ప్రణాళికా పరంగా నిర్వహించే కార్యక్రమాలను పక్కాగా చేపడతామన్నారు. అనంతరం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రతీ రోజు నిర్వహించే కార్యక్రమాలపై అదేరోజుసాయంత్రం నివేదికలు అందించాలన్నారు. ఈ వీడియోకాన్ఫ రెన్స్‌లో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాత్మ గాంధీ జీవిత చరిత్ర సినిమాను ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

భారత స్వాతంత్రోద్యమ స్పూర్తిని నేటి తరానికి, రానున్న తరాలకు తెలియజేయాలన్నారు. మహాత్మ గాంధీ లాంటి వారి త్యాగాలుస్మరిం చుకోవడం జరుగుతుందన్నారు. 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వజ్రోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులను గాంధీ చిత్ర ప్రదర్శిన ఈ నెల 9,10,11 తేదీల పాటు 16,17,18,19, 20, 21 తేదీలలో వరంగల్ జిల్లాలోని 11 స్క్రీన్‌లలో గాంధీ చిత్రంను చూపించడం జరుగుతుందని అన్నారు. అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు చలనచిత్రాలుచూపించాల్సి ఉంటుంది ఇందుకు గాను పాఠశాల విద్యార్థులను బస్సులలో తరళించి, సినిమా వీక్షణ తరువాత మళ్లీ ఆ బస్సులలో పాఠశాలకు తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సినిమా హాల్‌లో పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్నీ చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాలులో పారిశుధ్యం పాటించాలని, శుభ్రంగా ఉండే విధంగా చూసి పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



# జాతీయ రహదారిపై ట్రాక్టర్, కారు ఢీ

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

## స్వల్పగాయాలైన వ్యక్తులను ఆసుపత్రికి తరళించిన పోలీసులు

**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై ట్రాక్టర్ కారు ఢీకొట్టిన ప్రమాదంలో కారులో వెళుతున్న వ్యక్తున్న ఐదుగురికి పాక్షిక గాయాలైన సంఘటన మండలంలోని నారక్కపేట జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారా ్లపురం రాజారాం గ్రామస్తుల కథనం ప్రకారం శనిగరం గ్రామానికి చెందిన ఊట్కూరి రాజేందర్ కుమారుని వివాహం బుదవారం ఉంటంతో రాజేందర్ సోదరితో పాటు మరో నలుగురు కుటుంబ సభ్యులు నర్సంపేట నుండి శనిగరం వైపు వస్తుండగా ములుగు జిల్లా అడవిమల్లంపల్లి నుండి ఐరన్ సువ్వలతో వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఈ రెండు వాహనాలు ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. అదేవిధంగా ట్రాక్టర్ వెనుక డబ్బా రోడ్డుపై బోర్లా పడటంతో ఇనుప సువ్వలు క్రిందపడి పోయాయి. ఈ ప్రమాదం వెనుక కారుపై ఇనుప సువ్వల రూపంలో పడినట్లయితే ఐదుగురి వ్యక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోయేవని స్థానికులు పేర్కొన్నారు. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది వారిని నర్సంపేట ఏరియా ఆసుపత్రికి హుటాహుటిన తరళించి చికిత్స చేయించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారాం పేర్కొన్నారు. తృటిలో పెను ప్రమాధం తప్పిందని గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు.





## నేరాలు-దారుణాలు



## విద్యార్థినీలు ఆకతాయిలపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏసీపీ డి.రఘుచందర్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు9, ప్రభాతవార్త:**
75ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకోసం గాంధీ చిత్రం ప్రదర్శిస్తుందని, అందులో భాగంగా పోలీసుశాఖ వారి ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో మహాలక్ష్మీ థియేటర్‌లో మంగళవారంతెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాలయం, మహాత్మా జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సినిమాను చూపించడం జరిగింది. ఈసందర్భంగా ఏసీపీ రఘుచందర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, సీఎంఓజనగామలు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూశారు. అనంతరం 4జీ మీద, డయల్ 100, షీటీమ్స్, సైబర్‌క్రైం, రోడ్డుభద్రత, హెల్మెట్ ధరించుట గురించి ఏసీపీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినీలు ఆకతాయిలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా పోకిరీలు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే అమ్మాయిలు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100కు కాల్‌చేయాలని సూచించారు.గర్ల్స్ స్టూడెంట్స్‌కు రక్షణ కల్పించడానికి షీటీమ్‌లు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాలకు పాల్పడితే

# చట్టపరమైన చర్యలు తప్పవు

**పర్వతగిరి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

బాల్యవివాహాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలిత, డిసిపివో మహేందర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం పర్వతగిరి మండలంలోని పెద్దతండా గ్రామపంచాయతీ నుండి ఓ కుటుంబం బాల్యవివాహం చేయడానికి సిద్ధం అవుతున్న సమాచారం చైల్డ్‌లైన్ 1098కు రావడంతో అక్కడికి చేరుకొని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎదరయ్యే చట్టపరమైన సమస్యలు, ఆరోగ్య పరమైన సమస్యల గురించి బాలికకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కౌన్సిలింగ్‌లో చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ వీరబాబు, సోషల్ వర్కర్ ప్రణయ్, చైల్డ్‌లైన్ మండల ఇన్‌చార్జి రమేష్, గ్రామ పంచాయతీ సెక్రటరి సంతోష్, పోలీస్‌కానిస్టేబుల్ వెంకట్‌రామ్, అంగన్‌వాడి టీచర్ పాల్గొన్నారు.



## బియ్యపు గింజపరిమాణంలో

## జాతీయజెండా రూపొందించిన స్వర్ణకారుడు

**దేవరుప్పుల, ఆగస్టు9, ప్రభాతవార్త:**





మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికిచెందిన తుడిమిల్ల మహేంద్రచారి వృత్తిరిత్యాస్వర్ణకారుడు. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవం సందర్భంగా తానుకూడా ఒక అద్భుతాన్ని చేసి భారతదేశంపై ఉన్న దేశభక్తిని చాటాలనుకుని బియ్యపు గింజ సైజులో జాతీయ జెండాను తయారుచేసి అందరిచే ఔరా అనిపించుకున్నాడు. ఈసందర్భంగా స్వర్ణకారుడు మాట్లాడుతూ ఆజాదీకా అమృతోత్సవంలో భాగంగా నేను కూడా నాదేశం ఉన్న దేశభక్తిని చాటాలనుకుని బియ్యపు గింజ పరిమాణంలో జాతీయజెండాను తయారుచేశానని, ఈ జాతీయ జెండాను తయారు చేయడానికి సుమారు రెండుగంటల ఇరవై నిమిసాల సమయం పట్టిందన్నారు. ఈ జాతీయజెండాను 50మిల్లీగ్రాముల బంగారంతో రూపొందించానని, అంతేకాకుండా తాను ఇంతకుముందుకూడా పరమశివుని భక్తితో మహాశివరారతి సందర్భంగా సూదిబెజ్జంలో పట్టేశివలింగాన్ని తయారుచేశానని పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి : ఎంపిపి



**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

భారత దేశానికి స్వాతంత్ర్యం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ మహోన్నత వజ్రోత్సవాల్లో ప్రజలంతా భాగస్వాములై జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి ఘనంగా జరుపుకోవాలని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌తో పాటు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల పిలుపు మేరకు జాతీయ జెండాల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణంలో జాతీయ జెండాలను పంపిణి చేయడంతో పాటు ప్రధాన రహదారులు గుండా దుకాణాల సముదాయాలలో త్రివర్ణ పథాకాన్ని పంపిణి చేసి వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఒకరికొకరు ముందుగానే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నాటి యోదుల ఉద్యమంతోనే తెల్లదొరలను తరిమికొట్టి భారత దేశాన్ని స్వాతంత్ర ్యం తెచ్చుకున్నామని వారిని ఎల్లవేళాల స్మరించడం మనందరి బాధ్యతని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, గ్రామ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వైస్ఎంపిపి, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శులు మల్టీ పర్పస్ వర్కర్లు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ప్రవీణ్‌రావుకి ఘన నివాళి

**పర్వతగిరి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మండలంలోని చౌటపల్లి గ్రామ తెలంగాణ ఉద్యమకారుడు మట్టపల్లి ప్రవీణ్‌రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆవిష్కరించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంగులాల్, ఎంపిపి పంతులు, జడ్పి కోఆప్షన్ సర్వర్; వైస్ఎంపిపి రాజేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్లు మనోజ్‌గౌడ్, గొర్రె దేవేందర్, వనంరెడ్డి, జక్కు రమేష్‌గడ్, వర్ధన్నపేట జడ్పిటిసి మార్గం బిక్షపతి, వర్ధన్నపే ఎంపిపి అప్పారావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు చిన్నపాక శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు రంగుకుమార్, మాజీ జడ్పిటిసి మాడిశెట్టి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని ఆ కుటుంబ పాలనకు చరమ గీతం పాడేందుకు రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వము రానుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లి, ఈర్యతండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నుండి 40 కుటుంబాలు మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి రేవూరి పార్టీలోకి ఆహ్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ నిధులు, నీళ్ల, నియామకాల కోసం కొట్లాడి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ ఏమాత్రం అభివృద్ధి చేయకుండా అప్పుల ఊబిలోకి నెట్టివేశారన్నారు. ఇప్పటి వరకు ఉద్యోగ కల్పన ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం లాంటి నియంతృత్వ పాలన కొనసాతుండటం బాదాకరమన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధిక స్థానాల్లో బిజెపి జెండా ఎగురుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయమన్నారు. యువతకు ఉపాధి కల్పనే ద్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఇదిగమణిచిన నేటి యువత మేదావులు, ప్రధాని నరేంద్రమోడితో పాటు భారతీయ జనతా పార్టీని విశ్వసించి భలపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి నల్లబెల్లి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్, వల్లె రమేష్, మండల ఉపాధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య, వేముల రవి, బిజెవైఎం మండల అధ్యక్షుడు వక్కల శివకుమార్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, ప్రతాప్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త

## ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన చల్లా



పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త

భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేవ స్వాత ంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ఇంటింటా జాతీయ పథకాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని హన్మకొండలోని తన స్వగృహంలో పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, బాషా బేధాలు లేకుండా దేశ ప్రజలందరికి జాతీయ స్ఫూర్తిని రగిలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఘర్ ఘర్‌కి తిరంగా పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. దేశ ప్రజలందరు ఈ వజ్రోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని, దేశభక్తి పూరితమైన కార్యక్రమాలు చేపట్టాలని, దాని ద్వారా నేటి తరానికి దేశం అంటే ఏమిటి. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న మహాకవి గురిజాడ స్ఫూర్తిని వివరించడానికి ఇంతకంటే మంచి మార్గం మరొకరటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

-పోస్టాఫీస్‌లో రూ. 25కు జాతీయ జెండా

-పరకాల హెడ్ పోస్టుమాస్టర్ కురాకుల మొగిళి



పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త

తపాల శాఖ పరకాల డివిజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో మంగళవారం హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పోస్టల్ ఉద్యోగులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాను చేతభూని భారత్‌మాతకీ జై, హర్ ఘర్ తిరంగా అంటూ నినాదాలు చేశారు. పరకాల హెడ్ పోస్టాఫిస్‌కు చేరింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది మల్లేషం రాజమోహన్, నేరేళ్ల రాజు, బండి సమ్మయ్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలు పంపిణి

రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినందున జాతీయ జెండాను ఎగురవేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ గారే నర్సయ్య అధ్యక్షతన జాతీయ జెండాలను పంపిణి కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పాల్గొని జాతీయ జెండాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బందు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, ఎంపిడివో జి.కిషన్, ఎస్ఐ బండారి రాజు, ఎంపివో తుల రామ్మోహన్, ఏపీవో కుమార్‌గౌడ్, ఎంపిటిసి ఐత రాంచందర్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు కాంచనపల్లి వనజారాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రాము, నరసింహమూర్తి, రామారావు, మచ్చ సత్యం, బల్లెం యాదగిరి, ఐత కుమార్, పిరని వెంకన్న, ఐత రవి, ఉబ్బని సంహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి

### నర్సరీ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలోని నర్సరీని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పరిశీలించి హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసి లలక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రధానరహదారులలో రోడ్లకు ఇరువైపులా రోడ్డు మధ్యలో పలు రకాల పూలు, పండ్లు, మొక్కలు నాటి వాటికి ట్రీ గార్డులు కర్రలను ఏర్పాటు చేయాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ పాలకవర్గం టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటికి జాతీయ జెండాల పంపిణి....**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి జాతీయ జెండాల పంపిణి కార్యక్రమాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించారు. ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో చేనేత పవర్‌బామ్ కార్మికుల ద్వారా తయారు చేయించిన జాతీయజెండాను చైర్మన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ విధిగా భావిస్తూ దేశం పట్ల ఉన్న గౌరవాన్ని చాటి చెప్పే విధంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని చైర్మన్ కోరారు. ఏసీపీ శివరామయ్య సిఐ కిషన్, ఎస్ఐ ప్రశాంత్, మున్సిపల్ పాలక వర్గం, మున్సిపాలిటీ సిబ్బంది వార్డు అధ్యక్షులు బొత్స శ్రీనివాస్, వార్డు ప్రధాన కార్యదర్శి రేండ్ల సమ్మయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో మొహర్రం

పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీక మోహర్రం ఉత్సవాలు పరకాలలో ఘనంగా జరిగాయి. మంగళవారం డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో మొహరం పండుగను పురస్కరించుకొని కులమతాలకు అతీతంగా పీర్లను ఉపయోగించారు. గత పది రోజులుగా ప్రతిష్టించిన పీర్లను ఊరేగింపులు చేసి చెరువులు బావుల్లో నిమజ్జనం చేశారు. పీర్లకు ఇష్టమైన నేవైద్యంగా మాలీజా ముద్దలను పీర్లకు భక్తులు సమర్పించారు. కందుర్లు చేసి మేకలు, గొర్రె పొటేళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలో మొహర్రం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పాత మసీదు వద్ద పీర్ల ఊరేగింపు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. పీర్లను సందర్శించుకోవడానికి కులమాతలకు అతీతంగా వచ్చారు. పీర్ల ఊరేగింపుగా సందర్భంగా వివిధ పార్టీల నాయకులు సైతం పాల్గొని పీర్లకు దట్టీలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.



## గాంధీజీవిత చరిత్ర సినిమాను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



### పరకాల సిఐ పుల్యాలకిషన్

పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మగాంధీ జీవిత చరిత్ర సినిమాను నేటి విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పరకాల సిఐ పుల్యాల కిషన్ సూచించారు. మంగళవారం 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గాంధీ చిత్రాన్ని మంగళవారం పట్టణంలోని జయాడిలాక్స్ థియేటర్‌లో విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని సిఐ వీక్షించారు. భారత స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నేటి తరానికి రానున్న తరాలకు అందజేయాలని అన్నారు. మహాత్మ గాంధీ లాంటి వారి త్యాగాలు స్మరించుకోవటం జరుగుతుందన్నారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వజ్రోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులను గాంధీ చిత్రప్రదర్శన మరో రెండు వారాల పాటు థియేటర్‌లలో గాంధీ చిత్రంను చూపించడం జరుగుతుందని అన్నారు. అన్ని ప్రభ ఉత్వ ఎయిడెడ్ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు చలన చిత్రాలు చూపించాల్సి ఉంటుందని ఇందుకు గాను పాఠశాల విద్యార్థులను బస్సులలో తరళించి సినామా వీక్షణ తరువాత మళ్లీ ఆ బస్సులలో పాఠశాలలకు తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. సినిమా హాల్‌లో పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అని న చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రశాంత్ బాబు, పోలీస్ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మత్రి

రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త

టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచి శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ఎలామంచి రంగనాయకమ్మ మంగళవారం మరణించగా వారి అంతిమయాత్రల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త

మాదిగల చిరకాల ఆకాంక్ష ఎంఆర్‌పిఎస్ 28 సంవత్సరాల ఉద్యమ ఆశయం మాదిగల భవిష్యత్ ఎస్సీ వర్గీకరణ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్ఎఫ్ నాయకులు ఏకు శంకర్ బొచ్చు అనంత్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలో పురపాలక సంఘం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. ఈసందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు ఏకు శంకర్‌మాదిగ బొచ్చు అనంత్‌మాదిగ మాట్లాడుతూ రాభోయే రోజుల్లో ఎంఆర్‌పిఎస్ సంఘటితంగా బిజెపి పార్టీపై పోరాటాలకు సిద్ధం కావాలని వర్గీకరణ అంశమే ఎజెండాగా 28 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో బాగసా వ్యములుగా ఉండి ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని అన్నారు. ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని మాదిగని కేంద్ర రాష్ట్ర ప్రభుత ఆవలు ఎన్నికేసులు పెట్టిన అరెస్టులు చేసి నిర్బందించిన తలోగ్గకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోకిల ప్రేమ్, వరుణ్, సన్ని, మహేందర్, మరుపట్ల సమ్మయ్య, వంశీ, అజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసులు విద్యతోనే తమ అభివృద్ధి సాధ్యం



కేయూ ప్రొఫెసర్ ఈసం నారాయణ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివాసి విద్యార్థి సంఘం అధ్యక్షులు పద్మ అధ్యక్షతన వృక్షశాస్త్రం డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆదివాసీలు విద్యద్వారానే తమహక్కులు, చట్టాలు తెలుసుకోగలుగుతారని, ఉపాధి పొందుతారని తద్వారానే అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం 2022సంవత్సరంకు గాను ప్రతిపాదించిన తీమ్ ది రోల్ ఆఫ్ ఇండెగ్నోస్ వుమెన్ ఇన్ ది ప్రిసర్వేషన్ అండ్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ ట్రెడిషనల్ నాలెడ్జ్ అనే అంశం అన్నారు. ఈ దేశానికి మొట్టమొదటి మహిళగా ఆదివాసి మహిళ ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఉండటం ఆదివాసులకు గర్వించదగిన విషయం అన్నారు. ఈ టెక్నాలజీ ప్రపంచంలో అభివృద్ధి అనేది విద్యతోనే సాధ్యం కనుక ఆదివాసీ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయాలలో చేరి ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పరిశోధక విద్యార్థులు వాసంఆనంద్, చీమల బుచ్చయ్య,వంశీ, విజయ్‌కుమార్, అజయ్, శిరీష, రమ్యశ్రీ, మాధవి పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ జెండాకార్యక్రమం ప్రారంభం

**శాయంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

శాయంపేట మండలకేంద్రంలో 75వ స్వతంత్ర వజ్రోత్సవాల పండుగ సందర్భంగా స్థానికసర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా శాయంపేట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రతీ ఇంటింటికి జాతీయ జెండాను అందచేశారు. ఎంపీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అనేక త్యాగాలతోఅనేక పోరాటాలతో స్వాతంత్రాన్ని 75ఏళ్ల స్వయంపాలనలో అప్రతిహతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఉజ్వల ఘట్టం ఆవిష్కృతమై ఆగస్టు15నాటికి 75సంవత్సరాలు పూర్తి అవుతున్నాయని అన్నారు. అందుకని శాయంపేట మండలంలోని ప్రతీ గ్రామంలో ఇంటిమీదజాతీయజెండా ఎగురవేయాలని గ్రామంలోఉన్న స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌పార్టీ జిల్లానాయకులు బుర్రరమేష్‌గౌడ్, స్థానిక ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీవో



రంజిత్‌కుమార్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పరకాల వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ నందం, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు రాజేందర్, మారపల్లి మోహన్, బత్తుల కార్తిక్, అంగన్‌వాడీ టీచర్లు,గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నాకర్ పాల్గొన్నారు.

## ఆధునిక భారతదేశ నిర్మాత బీఆర్.అంబేద్కర్ : ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ఆధునిక భారతదేశ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని సిటిజన్స్‌క్లబ్ నందు నవ భారత నిర్మాత ప్రపంచ మేధావి, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ జీవితం, వారి ఆశయాలపై సంఘం శరణం గచ్చామి. అనే పేరుతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి రచించి రూపించిన కళారూపం నాటకాన్ని ఎమ్మెల్యే పెద్ది వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజాన్ని సమూలంగా ప్రజాస్వామికరించిన ఏకైక గొప్ప సాంఘీక విప్లవకారుడు విద్యావేత్త, మేధావి, మన రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు పలువురు ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**నెక్కొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. మంగళవారం సిఐటియు మండల శాఖ భూక్య నరేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూపరిండెంట్ జానకికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచి గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచకపోగా పల్లె ప్రగతి పేరుతో 12 గంటలు రోజు వారిగా పని చేస్తున్నారని తక్షణమే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు పంతొమ్మిది వేల ఐదు వందల రూపాయలు అమలు చేయాలని ఆలోపు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన విధంగా జీవో నెంబర్ నాలుగు ప్రకారం 15 వేల ఆరువందల రూపాయలు అమలు చేయాలని బిల్ కలెక్టర్‌కు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 2022 జనాభా ప్రతిపాదికన సిబ్బంది నియామకాలు చేయాలని పంచాయతీలలో పనిగంటలు నిర్వహించాలని ఆదివారం పండుగ సెలవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి అమలు చేస్తాం అన్న ఎస్కుడే రెండు లక్షల ఇన్సురెన్స్‌ను అమలు చేయాలని రాష్ట్రంలో పంచాయతీ సిబ్బంది మీద వేదింపులు అధికమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య నరేష్, ప్రధాన కార్యదర్శి చెలకపల్లి వీరస్వామి, జిల్లా నాయకులు రవి, ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, భాస్కర్, శ్రీను, కోట దేవేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినిహీరో మహేష్‌బాబు జన్మదినవేడుకలు

**జనగామ కల్చరల్, ఆగస్టు9, ప్రభాతవార్త:**

జనగామలోని ప్రభుత్వ ఆస పత్రిలోసూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను అభిమానసంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి ఆస్పత్రిలో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం మహేష్‌బాబు అభిమానులు మాట్లాడుతూ తన సేవాధృక్పథంతో ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడారని, తన చిత్రాలతో సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మూడ వెంకట్, గంగరబోయిన సంపత్‌ముదిరాజ్, శ్రీకాంత్, ప్రశాంత్, ప్రిన్స్,రవి, అశోక్, భాను,యాకూబ్, నవీన్, స్వామి,ఉపేందర్, శివమణి పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి : ఎమ్మెల్యే పెద్ది



**నెక్కొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థిక పురోగతి సాధించడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా ముందుకు సాగుతాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామాఈణ పేదరిక నిర్మూలన సంస్థ(ఎస్ఈఆర్‌పి) వరంగల్ వారి ఆధ్వర్యంలో భారతి మండల సమాఖ్య నెక్కొండ వార్షిక మహాసభలో ఆయన పాల్గొన్నారు. గతంలో నిర్వహించిన మహిళా క్రీడోత్సవాల్లో భాగంగా మడల కేంద్రంలో నిర్వహించిన మహిళా ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. త్వరలో నెక్కొండ మండలానికి ప్రకటించిన నూతన మహిళా సమాఖ్య భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెని భూగర్భంలో పైప్‌లైన్ ద్వారా అందించే గ్యాస్ కనెక్షన్లను నెక్కొండమ ఒడలంలోని ప్రతి ఇంటికి అందించి మహిళల గ్యాస్ కష్టాలను త్వరలో తీరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి జె.రమేష్, జడ్పిటిసి సరోజన, హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగాని సూరయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఐకేపి అధికారులు సిబ్బంది ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**జఫర్‌గడ్, ఆగస్టు9, ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. ఆజాది గౌరవ్‌యాత్ర జఫర్‌గడ్ మండలం తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ), ఉప్పుగల్లు, కూనూరు, జఫర్‌గడ్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో జంగారాఘవరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో ఆర్ఎస్ఎస్ భావాజాలంతో బీజేపీ ఎన్నడు జాతీయ జెండాకూడా ఎగరేయకుండా దేశభక్తి నిరూపించడానికి ప్రొఫైల్ మార్చాలని మోదీ చెప్పడం హాస్యాస్పదం అని, దేశాన్ని ఆర్థికసంక్షోభం నుంచి ఆకలి చావులనిరుద్యోగం, గ్యాస్, పెట్రోల్, డీజిల్‌ధరలు పెంచి పేదప్రజలపై భారం మోపిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టడానికి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరచలేదని అన్నారు. గ్రామాల్లోకి వచ్చే బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్లరాజయ్య, పీసీసీ సభ్యులు అమృతరావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, నాయకులు అన్నబోయినభిక్షపతి, రాజేందర్, డానియల్ అనిల్, ఎంపీటీసీ సంధ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం, క్లీన్ అండ్ గ్రీన్



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

కేయూ క్యాంపస్‌లోని పద్మాక్షి మహిళ హాస్టల్ ముందు ఈబ్లాక్‌లో యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ ఏడురోజుల శిక్షణ శిబిరంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఈసం నారాయణ ప్రారంభించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలునాటి యూనివర్శిటీ క్లీన్ అండ్‌గ్రీన్‌గా ఉంచుకోవాలని, హాస్టల్‌లో పరిశుభ్రత పాటించాలన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం యూనివర్శిటీ గెస్ట్‌హౌస్ హాల్‌లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లసమక్షంలో విద్యార్థులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లుడాక్టర్ ఎస్.శ్రీదేవి, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్‌జె.చందులాల్, డాక్టర్ డి.శ్రీనివాస్, హాస్టల్ జాయింట్ డైరెక్టర్లు సుచరితపాల్, డాక్టర్ ప్రియాంక, యాకూబ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లైబ్రరీకి స్టడీమెటీరియల్ పంపిణీ



**శాయంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

శాయంపేట మండలం స్థానికగ్రామ పంచాయతీ కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణా రెడ్డి, వరంగల్ జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, గండ్ర మోహన్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టుజనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి ఆదేశాల మేరకు శాయంపేట మండలంలో లైబ్రరీకి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, జిల్లా టీఆర్ఎస్‌పార్టీ నాయకులు బుర్ర రమేష్‌గౌడ్ హాజరై స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పరకాల వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ నందం, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీడీవోకృష్ణమూర్తి, ఎంపీవో రంజిత్‌కుమార్, మారపల్లి మోహన్, గ్రామపార్టీ అధ్యక్షులు గాజే రాజేందర్,గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నాకర్,మోహన్ పాల్గొన్నారు.

## ఉప్పల మధును పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

**లింగాలఘణపురం, ఆగస్టు9, ప్రభాతవార్త:**

మండలంలోని చీటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు మాతృమూర్తి ఉప్పల పద్మ ఇటీవల మరణించిన చీటూరులో క్రీ.శే.పద్మ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరై మధు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య వెంట ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.స్వత ంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పై జాతీయ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆజాద్ కా అమృత్ ఉత్సవాలను పురస్కరి ంచుకుని నర్సంపేట డివిజన్‌లోని పోస్టల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ట్రయల్ రన్ నిర్వహించారు జరిగింది. భారత గడ్డపై పుట్టిన ప్రతి పౌరుడు కూడా ఈ వజ్రోత్సవాల సందర్భంగా రోజు వారి కార్యక్రమాల్లో అందరూ పాల్గొని రాబోయే యువతరనికి స్ఫూర్తినివ్వాలని తెలియజేశారు.ప్రతి పౌరుడు భారత దేశ ఫ్లాగ్ ఆఫ్ కోడ్‌ను అనుసరిస్తూ జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.అనంతరం పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి జాతీయ జెండాలతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, కౌన్సిలర్లు, నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్, పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, పలు మండలాల సబ్ పోస్ట్ మాస్టర్లు అండ్ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 11న సైనిక్ స్కూల్‌లో టుకెరన్



**ఖానాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 11న మండలంలోని సైనిక్ స్కూల్‌లో ఉదయం 7గంటలకు టూకే రన్ నిర్వహించబడునని ఎస్ఐ తిరుపతి, తెలిపారు. ఈ టూకేరన్‌లో మండలంలోని ప్రముఖులు రాజకీయ పార్టీ నేతలు యూత్ సభ్యులు వివిధ శాఖల ఉద్యోగస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ అన్నారు.

## గురుకులాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

సంక్షేమ హాస్టళ్లలో గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, సీజనల్ వ్యాదులు సోకుండా తెలంగాణ ప్రభుత్వం హెల్త్ చెకప్‌లు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏఐఎఫ్‌డిఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అకాల వర్షాలతో సీజనల్ వ్యాదులు సోకకుండా ముందు జాగ్రత్తగా చర్యగా ప్రతి గురుకులాల్లో సంక్షేమ హాస్టల్ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు హెల్త్ చెకప్, హెల్త్ క్యాంపులు, మెడికల్ నిర్వహించాలని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న వారి యొక్క భవిష్యత్ ఆరోగ్యం మంచి చెడులు చూసుకోవాల ఇసన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మీద ఉందని అన్నారు.

గురుకులాల్లో విషజ్వరాలు సీజనల్ వ్యాదులు సంభవిస్తున్నాయని సంక్షేమ హాస్టళ్లలో గురుకులాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులకు దోమలు కుట్టడం ద్వారా డెంగి, చికెన్ గునియా, మలేరియా లాంటి వ్యాదులు సంభవిస్తున్నాయని అన్నారు. సంక్షేమ హాస్టల్ గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు దోమ తెరలు అందించాలని డిమాండ్ చేశారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మహిళల ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తనవంతు ప్రోత్సహాన్ని అందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత నిర్మాణ రాజీవ్ గాంధీ సేవా కేంద్ర భవన సముదాయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇదే భవన సముదాయంలో మండల సమాఖ్యతో పాటు జాతీయ ఉపాధి హామి కార్యాలయాలు కొనసాగనున్నాయి. అనంతరం కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆశా జ్యోతి మండల సమాఖ్య 13 వార్షిక మహాసభ నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మహిళలు తమవంతు పోరాటం చేశాడన్నారు. అలాంటి తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కంటికి రెప్పలా చూసుకుంటారన్నారు. పావులా వడ్డీ రుణాలతో పాటు ప్రభుత్వం పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు రుణాలు మంజూరి చేసిందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబం బలపడుతుందన్నారు. తద్వారా రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తాము ఎల్లప్పుడు మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాగా కాగా మండలంలో 30 గ్రామపంచాయతీలకు గాను ఇప్పటికే 24 గ్రామ పంచాయతీల్లో గ్రామైఖ్య సంఘాల కోసం పక్కా భవనాలు నిర్మించేందుకు స్థలాలు ఎంపిక కావడం జరిగిందని త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతామన్నారు.

**క్రీడా విజేతలకు బహుమతుల పంపిణి....**

కాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలిసారిగా నర్సంపేట నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే ఆ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గతంలోనే బహుమతులు పంపిణి చేయాల్సి ఉండగా అనివార్య కారణాల వలన వాయిదా పడటంతో మంగళవారం పంపిణి చేపట్టారు. టిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య తన తాత అయినటువంటి కంది వీరారెడ్డి స్మారకార్థం బహుమతులు తీసుకురాగా వాటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా విజేతలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, ఐకెపి ఏపిఎం ఈశ్వరయ్య, మండల రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జున్నుతుల రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు వర్దెల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు.





## ఇంటింటికి జాతీయ జెండా పంపిణి

**ఖానాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఇంటింటికి జాతీయ జెండా పంపిణి కార్యక్రమాన్ని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమన వాణి, సర్పంచ్‌లు ప్రవీణ్, వెంకన్న, బాలకిషన్, శాఖమూరి చిరంజీవి హరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపిటిసిలు సుబాన్‌బీమౌలానాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేయాలి




**దుగ్గొండి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేయాలని వీఆర్‌ఏల మండల శాఖ అధ్యక్షులు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో నిరవదిక సమ్మె మంగళవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భారీ వర్షాని ్న లెక్కచేకుండా నిరవదిక సమ్మెలో కూర్చున్నామన్నారు. వెంటనే వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దపల్లి రాజు, గై నాగరాజు, రంజిత్, పైడయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ సమాన హక్కులకై పోరాటం చేయాలి




**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

స్త్రీ సమాన హక్కులకై పొరాడాలని లౌకిక భారత దుశాన్ని కాపాడడం కోసం మహిళలు ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగింటీ రత్నమాల పిలుపునిచ్చారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కార్యదర్శి జెట్టి స్వర్ణలత అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రత్నమాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత తీస్తామంటూ గొప్పలు చెప్పుకున్న ఆచరణలో నోచుకొవడం లేదని అన్నారు.బేటి బచావో బేటి పడావో అనే పథకం పై మోడీ సర్కార్ మరోసారి నిర్లక్ష్యం చూపిందని విమర్శించారు.మహిళా భద్రత పై షీ టీమ్స్ వేశామని గొప్పగా చెప్పుకుంటున్నా ప్రభుత్వాలు ఆచరణ శూన్యంగానే ఉందని అన్నారు.దేశవ్యాప్తంగా మహిళలు బాలికలపై సామూహిక అత్యాచారాలు తీవ్రమవుతున్నాయని ఉత్తరప్రదేశ్‌ల్లో దళిత మైనర్ బాలిక మనిషి పైన వెన్నుపూస విడిచి నాలుక కోసి అమానవీయా అత్యాచారాలు ఒడిగాట్టలని అయినా నిందుతులను కఠినంగా శిక్షించకపోవడం దారుణమన్నారు.మహిళలకు విద్యా,ఉపాధి హక్కులు కై ఉద్యమించాలని అన్నారు.గత ఏడాది ఐసిడిఎస్‌కు 30,001 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం పెట్టిన బడ్జెట్‌లో 24 వేల4వందల 35 కోట్లు కేటాయించి గతం కంటే ఆరు వేల ఐదు వందల అరవై ఐదు కోట్లు తగ్గించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల ఉమా, ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మకొండ శ్రీధర్, సీఐటీయు జిల్లా కన్వీనర్ అనంతగిరి రవి పాల్గొన్నారు. అనంతర ం ఐద్వా పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడ ం జరిగింది.అధ్యక్షులుగా ఎండీ ఫారిదా, కార్యదర్శిగా వజ్జంతి విజయ, సహాయ కార్యదర్శులుగా జెట్టి స్వర్ణలత, ఇప్ప సమత, ఉపాధ్యక్షులుగా తాళ్లపుల్లి ప్రవళిక, పాశం శ్రీలత, కోశాధికారిగా బిట్ర స్వప్న, కమిటీ సభ్యులుగా ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి, ప్రియాంక, రాధిక, ఇంద్ర, విజయలక్ష్మి, యాకలక్ష్మి, రజిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ స్వతంత్ర స్ఫూర్తిని ఊరూర చాటిచెప్పాలి

## వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

### ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్

ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త : భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని ఊరూర చాటి చెప్పాలని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్‌తో కలిసి మంగళవారం జెండాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ఆజాదీ కా వజ్రోత్సవ కార్యక్రమం ప్రతి ఒక్కరు పద్నాలుగు రోజుల పాటు జరుపుకోవాలని కోరారు. పండుగ వాతావరణంలో బాజాభజంత్రీలతో ములుగు పట్టణంలోని వీధులలో పంపిణీ కార్యక్రమం జరుగడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఆజాదీ కా అమృత మహోత్సవం కార్య క్రమం దేశ ప్రజల్లో దేశభక్తిని చాటి చెప్పనుందని ఆమె పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఎందరో యోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి నిర్మల హరినాథం, ఎంపీడీఓ ఎక్బాల్, ఎంపీఓ హనుమంత రావు, ఈఓ సిరంగి మహేందర్, నాయకులు మేరుగు సంతోష్, అజారుద్దీన్, ఎనగందుల వెంకటేష్, మేరుగు నగేష్, వసీం అక్రం, ఒజ్జల కుమార్, ఓదెల శరత్, బొంతల వేణు, కవ్వంపల్లి బాబు, గుండాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీపీ కార్యాలయంలో కార్యదర్శులకు జెండాలు పంపిణి...**

ములుగు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్ మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు స్వతంత్ర జెండాలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 75 వసంతాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ఎజెండా ప్రకారం నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎ డీఓ ఇక్బాల్, ఎంపీఓ హనుమంత్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌టిపి ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం

### కొమరం భీంకు నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు

ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుడు కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ కోసం కొమురం భీం పోరాటం చేశారని తెలిపారు. తెలంగాన రాష్ట్రం వచ్చాక కేసిఆర్ ప్రభుత్వం ఆదివాసీలను అణగదొక్కుతుందని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఆదివాసీలు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, వైఎస్సాఆర్ టిపి ఎల్లప్పుడు మద్ధతుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్పంచ్ ఒద్దుల లక్ష్మీ, జిల్లా ప్రధానకార్యదర్శి ఖాదర్, జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్, జిల్లా యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి, గిరిజన విభాగం అధ్యక్షుడు బానోతు రాజేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి ఏష్కిక భిక్షపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణి చేసిన బాదం

ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త : ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాధిత కుంటుంబానికి మంగళవారం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన యారా సుధాకర్ అనారోగ్యం పాలవ్వగా ఆరి ్థక సహాయం కోసం ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌ను సంప్రదించగా ఆయన సహృదయంతో స్పందించి సిఎంఆర్ఎఫ్ నిధి నుండి రూ. 60 వేలు మంజూరు చేయించి ఆదుకున్నాడని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం కోసం డబ్బులు ఖర్చు చేసిన కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి చేయూనందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఉయ్యాల రాజయ్య, ఎంపీటీసీ రాధిక కుమార స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ సూరం రమేష్, సీనియర్ నాయకుడు ఎరబాటి పాపారావు, రాస బాబు, దాస రాజమౌళి, రాజ్ కుమార్, ఓరుగంటి లింగమూర్తి



## మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలి

### సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి

**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండలంగా చేయడమనేది ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షని సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రకాలుగా అర్హతలు ఉన్న మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించకపోవడం పట్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. గత ఎన్నికల ముందు మండలంగా ప్రకటిస్తానని చెపి ్పన కేసిఆర్ ములుగు జిల్లాను ఇచ్చి మల్లంపల్లిని మండలంగా ప్రకటించకపోడంతో ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బ తిన్నాయని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రం నుండి లోతట్టు గ్రామాలు చాలా దూరం ఉన్నాయని దీనితో ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో రెండు మండలాలు ఉండాలని, సుమారు 17 వేల పైచిలుకు జనాభా ఉన్న ప్రాంతాన్ని మండలంగా ప్రకటించాలని ఆయన కోరారు. మం డలం సాధించుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే మండలం సాధించుక ోగలుగుతామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మండలం సాధన కోసం ఉద్యమించాలని ఆయన అన్నారు.



## రామాచారి తండ్రి స్మారకార్థం

### గుత్తి కోయలకు దోమ తెరల పంపిణీ

**వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ఉమ్మడి జయశంకర్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ కూరేళ్ల రామాచారి తండ్రి కూరేళ్ల లక్ష్మయ్య ఏడవ సంవత్సరీకం పురస్కరించుకొని లింగాపూర్ గ్రామం శివారు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గుత్తి కోయలకు మంగళవారం దోమ తెరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులు సీజనల్ వ్యాధులతో బాధపడవద్దనే సంకల్పంతో దోమ తెరలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ కూరేళ్ల రజిత, నాయకులు కూరేళ్ల సాంబయ్య, కూరేళ్ల రాజయ్య, రఘువ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## 16వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక దీక్షలు

### వీర్ఏల సమస్యలు పరిష్కరించాలి

### మండల అధ్యక్షులు నక్క శశికుమార్

### ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తొగరి మొగిలి

వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త : తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏలు వెంకటాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక దీక్షలు



మంగళవారం నాటికి 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తొగరి మొగిలి, మండల అధ్యక్షులు నక్క శశికుమార్‌లు మాటా ్లడుతూ తమ సమస్యలను పరిష్కరించాలంటూ గత పదహారు రోజులుగా చేపడుతున్న దీక్షలను చూసైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గత మూడు రోజులుగా వర్షం కురుస్తున్నప్పటికీ టెంట్ వర్షానికి తడిసి ముద్దయినప్పటికీ వీఆర్ఏలు అందులోనే తడుచుకుంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వీఆర్ఏలకు సిఎం కేసిఆర్ ప్రకటించినట్లుగా పే స్కేలు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వీర్ఏలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్ధానాన్ని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మండల ఉపాధ్యక్షులు తొగరి మురళి, కార్యదర్శి మంతెన స్వప్న, సరిత, సునిత, కిషన్, శంక ర్, శ్రీనాథ్, కుమారస్వామి, రాజయ్య, కిరణ్, చిన్న నరసయ్య, భాస్కర్, రాయమల్లు, సమ్మక్క, బిక్షపతి, రాజమౌళితో పాటు మండలంలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవాలి

### విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

### థియేటర్‌లో సినిమా ప్రదర్శన అద్భుతం

### టిఆర్ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్

**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు అన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు సిఎం కేసిఆర్ ఆదేశానుసారం ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ థియేటర్‌లో కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో డిఈఓ జి. పాణిని పర్యవేక్షణలో మంగళవారం గాంధీ సినిమాను విద్యార్థులకు చూపించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి ఎందరో త్యాగాలు, పోరాట ఫలితాల వలన ఆగస్టు 15, 1947 వ సంవత్సరంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. విద్యార్థులు గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ వంటి ఎంతో మంది దేశం కోసం ప్రాణాలర్పించారని తెలిపారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామ పోరాటాలు, ఉద్యమాలన భావి తరాకు తెలియజేసేందుకే ఆజాదీ కా వజ్రోత్సవ కార్య క్రమాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామల శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి బద్ధం సుదర్శన్ రెడ్డి, పోశాల వీరమల్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు



# సీకేఎం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు

-ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేద్దాం

-పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే, నగర మేయర్, డిప్యూటీ మేయర్ ప్రజా ప్రతినిధులు



**పోచమ్మమైదానం, ఆగస్టు 09, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని సీకేఎం కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటికీ జాతీయ జెండా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్ పాల్గొని ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు అనేక త్యాగాలతో, అనేక పోరాటాలతో స్వాతంత్ర్యాన్ని సముపార్జించి 75 ఏళ్ల స్వయం పాలనలో అప్రతిహతంగా ముందుకు సాగుతున్నామని ఆ మహానుభావుల త్యాగాల ఫలితమే ఇప్పుడు మనమందరం స్వేచ్ఛావాదులమై స్వతంత్ర వజ్రోత్సవం జరుపుకుంటున్నాం. ఈ ఉజ్వల చారిత్రక ఘట్టం ఆవిష్కృతమై ఆగస్టు 15 నాటికి75 సంవత్సరాలు పూర్తవుతున్నాయని ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని మహోన్నతమైన మన దేశ వారసత్వాన్ని, స్వాతంత్ర్య పోరాట చరిత్రనీ సగర్వంగా ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వం ధారపోసిన మహనీయుల త్యాగాలకు ఘన నివాళులర్పించడం ప్రతి భారతీయుని బాధ్యతని భారత



స్వాతంత్ర్య పోరాట చరిత్రనీ, ఆదర్శాలనీ, విలువలనీ నేటి తరానికి సగర్వంగా తెలియజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఈ వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా భారత స్వాంతత్ర్య పోరాటం అహింసా మార్గంతో సంపాదించుకొని ప్రపంచ చరిత్రలో ఒక మహోన్నతమైన ఘట్టంగా నిలిచిపోయిందని వారు అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం సుదీర్ఘమైనదని 1857 సంవత్సరంలో తిరుగుబాటును ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా పరిగణించడం జరిగిందని తెలంగాణతో పాటు దేశమంతటా ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారని తర్వాతే భారతీయులపై బ్రిటీషర్ల అణిచివేత ఇంకా పెరిగిందని ఆ తరువాత అనేక మంది మేధావులు, పోరాట యోధులు దేశప్రజలలో జాతీయ భావాన్ని కల్పించి స్వతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని, భారతదేశ సంస్కృతిని సాంప్రదాయాలను ఇప్పటి యువతకు, భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోకార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, సురేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజుయాదవ్, ఆకుతోట రామతేజస్విని శిరీష్, బస్వరాజుశిరీష్ శ్రీమాన్, బాలినేని సురేష్, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, భోగి సువర్ణసురేష్, మరుపల్ల రవి, మాజీ కార్పోరేటర్లు, డీఎస్ ఆలయ చైర్మన్ అలకంటి సతీష్ కుమార్, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి,యెలుగం సత్యనారాయణ, గోరంట్ల రాజు, బల్దియా ఉన్నతాధికారులు, అధికారులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ఎర్రబెల్లి

- మెరిపిరాల గ్రామంలో జాతీయ జెండాల పంపిణి



**రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా మండలంలోని మొరిపిరాల, ఆర్అండ్ఆర్ కాలనీలో జాతీయ జెండాల పంపిణి నిర్వహించారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మహిళలు పిల్లలతో కలిసి జెండాలు పట్టుకొని జాతీయ నినాదాలు చేస్తూ ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిపైనా, జాతీయ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పండగ వాతావరణం కల్పించాలి. క్రీడోత్సవాలు, కవితోత్సవాలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పిలుపునిచ్చారు. జాతీయ భావం ప్రజ్వరిల్లేలా ప్రజలను మేలుకోల్పేలా, స్వాతంత్ర్య సమరయోధులను వారి త్యాగాలను స్మరించుకుంటూ ఉత్సవాలు వేడుకలా జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, టిఆర్ఎస్ మంల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల అధికార ప్రతినిధి సంతోష్‌గౌడ్; ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, సర్పంచ్‌లు చెడుపాక కుమారస్వామి, అనిరెడి , యాదమ్మ, నాయకులు, అనిరెడ్డి యాకుబ్‌రెడ్డి, నాగపూరి అశోక్, శ్రీనివాస్, రెడ్డి నాగపూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఉన్నా ఆదివాసీలపై నిర్లక్ష్యమే..!

- ఎన్ని ఉద్యమాలు చేసినా పాలక పక్షం ఉక్కుపాదమే
- ప్రగతి వెలుగు సోకని కుగ్రామాలెన్నో..? - కుంటుపడిన ఆదివాసీల అభివృద్ధి
- దళారుల పాలవుతున్న కోట్ల నిధులు
- కొమరం భీం వర్ధంతి రోజున ప్రగతి ఫలాలు పంపిణీ చేయాలి
- ఆదివాసీలు చైతన్యమైతేనే ప్రగతి ఫలాలు సాధ్యం - ఆర్‌డిటీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజేశ్వరి

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఆదివాసీల అభివృద్ధి కోసం నెలకొల్పినా ఐటిడిఏ ఉన్నప్పటికి ఆదివాసీల ప్రగతిపై నిర్లక్ష్యమే జరుగుతుందని ఆరోపించారు. తాడ్వాయి మండల కేంద్రంలో సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర అధ్యక్షతన ఆదివాసీ దినోత్సవం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన ఆర్‌డిటీ డైరెక్టర్ రాజేశ్వరి హాజరయ్యారు. దీనికన్న ముందు ఆదివాసీ సంఘాలు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ ప్రాంతంలోని కొమరంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ సంఘాల నాయకులకు డోలు వాయిద్యాలతో బయలు దేరి కామరం రోడ్డుకు వల బహిరంగసభకు తరలివచ్చారు. ఈ సమావేశంలో రాజేశ్వరి మాట్లాడుతూ .. ఆదివాసీలు అభివృద్ధి చెందాలని ఎన్ని ఉద్యమాలు చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటికి నుండి ప్రగతి వెలుగులు సోకని మారుమూల





గ్రామాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఏటూరునాగారంలో ఐటిడిఏ కార్యాలయం ఉన్నప్పటికి దీని పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామాలు అభివృద్ధి చెందలేదని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11 ఐటిడిఏ కార్యాలయాలు నెలకొల్పినప్పటికి పరిపాలించే అధికారులు చిత్తశుద్ధి లేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రతి ఏడాది కాలంలో కోట్లాది రూపాయల నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటిడిఏ విడుదల చేస్తున్నారని ఆ నిధులన్ని ఆదివాసీలకు చెందకుండా అభివృద్ధి పథకాల పేరుతో దళారులు మెక్కుతున్నారని ధ్వజమెత్తారు. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి కొర్నబెల్లి వీరేశం, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం మాట్లాడుతూ .. కొమరంభీం వర్ధంతి రోజున ఆదివాసీలకు కావాల్సిన ప్రగతి ఫలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆదివాసీలు చైతన్యమైతేనే ప్రగతి ఫలాలు సాధించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్, విద్యార్ధి సంఘం నాయకులు లచ్చు పటేల్, కొర్రుబెల్లి గణేష్, సుధాకర్, శేషగిరి, ఆర్‌డిటి స్వచ్ఛందం సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సోషల్‌డైరెక్టర్, ఏరియా కో.ఆర్డినేటర్ లక్ష్మయ్య, హనుమంతరావు, పద్మ, రామకృష్ణ, రాంబాబు, ఆదివాసీ నాయకులు బంగారు సాంబయ్య, పలు గ్రామాలకు చెందిన ఆదివాసీ నాయకులు, గొత్తికోయ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా డిఆర్ సెల్స్‌డిపో భవనం

- సేల్స్‌మన్ లేక రోజుల తరబడి తాళం

**గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నిత్యావసర సరుకుల అమ్మకాల కొరకు జిసిసి ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసి డిఆర్ సేల్స్ డిపో భవనం అధ్వాన్న స్థితిలో ఉంది. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం శిథిలదశకు చేరుతుంగా దానికి మరమ్మతులు చేపట్టి సక్రమంగా ఉండేలా చేయడంలో అధికారులు ఉదాసీనత చూపుతున్నారు. కనీసం విద్యుత్ సౌకర్యం కూడా లేని స్థితిలో ఈ సేల్స్‌డిపో ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పైగా ఇటీవల ఈ సేల్స్‌డిపోకు రెగ్యులర్ సేల్స్‌మన్ లేకపోవడంతో రోజుల తరబడి తాళాలు వేసి ఉంటుండగా ప్రభుత్వ ప్రజాపంపిణి బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు విక్రయించని పరిస్థితి ఉంది. రెండు మాసాలకు చెందిన రేషన్‌బియ్యం దాదాపు 150 క్వింటాళ్ల వరకు డిపోలో స్టాక్ ఉన్నట్లు సమాచారం. కొన్నిరోజులుగా ఎడతెరిపిలేని వర్షం కారణంగా సేల్స్‌డిపో ముందు అంతా బురదమయంగా మారింది. డిపో భవనం పక్కనే పెద్ద చింత చెట్టు ఉన్న కారణంగా పక్షులు రెట్టలు వేసి, ఆకులు, కొమ్మలు రాలిపడి డిపో ముందు అపరిశుభ్రంగా తయారైంది. పట్టించుకునే వారు లేకపోవడంతో ఈ వర్షానికి మరీ అధ్వాన్నంగా తయారైంది. బియ్యం పంపిణి బయోమెట్రిక్ ద్వారా చేపట్టాల్సి ఉండగా డిపోలో విద్యుత్ సౌకర్యం లేని కారణంగా సదరు యంత్రాన్ని చార్జింగ్ పెట్టలేని పరిస్థితిలో కూడా విక్రయాలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిసింది. ఈ సేల్స్ డిపో ద్వారా బియ్యం పంపిణి జరగని కారణంగా పట్టణంలోని మరో రేషన్ డీలర్ షాపు వద్ద కార్డు దారుల రద్దీ విపరీతంగా ఉండి తోపులాటలు, గొడవలు జరుగుతున్నాయి. ఈ సారి ఉచితంగా ఇస్తున్న బియ్యం సన్నబియ్యం రావడంతో మరీ రద్దీ పెరిగింది. అధ్వాన్న స్థితిలో ఉన్న డిఆర్‌సెల్స్ డిపో పరిస్థితిపై జిసిసి అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి దానిని అభివృద్ధి పరచి సరుకుల విక్రయానికి అనుకూలంగా తీర్చి దిద్దాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

**ఇంచార్జి సేల్స్‌మన్‌ను ఏర్పాటు చేశాం: జిసిసి మేనేజర్**

గూడూరులోని డిఆర్‌డిపోలో విక్రయాలు జరిపేందుకు కొల్లాపురం డిపో సేల్స్‌మన్‌ను ఇంచార్జిగా ఏర్పాటు చేసినట్లు జిసిసి నర్సంపేట మేనేజర్ సమ్మయ్య తెలిపారు. డిపో దుస్థితిపై 'ప్రభాతవార్త' మంగళవారం ఆయన దృష్టికి తీసుకుపోయి ప్రశ్నించగా ఆయన పై విధంగా స్పందించారు. వెంటనే సేల్స్‌మన్‌ను ఏర్పాటు చేసారు. రెగ్యులర్ సేల్స్‌మన్ లేని కారణంగా డిపో తెరవని పరిస్థితి ఉందని, ఇకనుండి డిపో రెగ్యులర్‌గా తెరిచి ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. డిపోకు అవసరమైన కాంటాను కూడా మంగళవారం అందజేయడం జరిగిందని తెలిపారు. డిపో దుస్థితిపై 'ప్రభాతవార్త' స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్ దృష్టికి కూడా తీసుకుపోగా ఆయన కూడా జిసిసి మేనేజర్‌తో మాట్లాడారు. అయితే అధికారులు డిపోలో నిల్వ ఉన్న స్టాక్‌ను వెంటనే పరిశీలించి మొత్తం బియ్యం లబ్దిదారులకు పంపిణి జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఉంది.



## అసంపూర్తి పనులతో అధ్వాన్నంగా రహదారులు

**చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సకాలంలో చేయాల్సిన పనులు ఆలస్యం కావడంతో రోడ్లన్ని బురదమయంగా మారుతున్నాయని మండలంలోని లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్‌తో పాటు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామం మీదుగా కోనాపురం వరకు రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉందన్నారు. సంబందిత కాంట్రాక్టర్ ఇట్టి నిర్మాణ పునులకు నాసీ రకం మట్టి పోశారన్నారు. దీంతో చినుకుపడితే చిత్తడవుతూ గ్రామంలోని ప్రధాన రహదారి బురదమయంగా మారిందన్నారు. సకాలంలో పూర్తి చేయాల్సిన రోడ్డు అసంపూర్తిగానే ఉండిపోయిందన్నారు. ఈ బురద రోడ్డుపై సమీప ప్రజలు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణం ఆందోళన కరంగా ఉందన్నారు. అటు కాంట్రాక్టర్ ఇటు అధికారులు స్పందించి బురద రోడ్డు నుండి గ్రామస్తులకు విముక్తి కలిగేలా చూడాలన్నారు.





# జెండా పండుగలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

**ఐనవోలులో జాతీయ జెండాల పంపిణీ**

ఐనవోలు,ఆగస్టు09,ప్రభాతవార్త



జాతీయ జెండా పండుగలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు.మంగళవారం 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ జన్ను కుమారస్వామికి డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీ మార్నేని మధుమతిలు జాతీయ జెండాను పంపిణీ చేశారు.అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 15న ప్రతి ఇ ంటిపై జాతీయజెండాను ఎగర వేసి స్వతంత్ర భారత కీర్తిని,దేశభక్తిని చాటలన్నారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శాసన సభ్యులు ఆరూరి రమేష్ సూచన అనుసారం 8వ తారీఖు నుండి 22వ తేదీ వరకు స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు.75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో ప్రజ లందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, ఎంపీడీవో వెంకటరమణ,ఎంపీవో రఘుపతిరెడ్డి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్,ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, శంకర్‌రెడ్డి, బుర్ర రాజశేఖర్‌గౌడ్, కార్యదర్శులు, వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఐనవోలు,ఆగస్టు09,ప్రభాతవార్త



మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మెట మహేందర్ యూత్ కాంగ్రెస్ జెండాను ఎగర వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో యువతకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు.కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొత్తూరి సునిల్,మండల పార్టీ ప్రధానకార్యదర్శి మహమ్మద్ రఫీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్, రాజు, మాడూరి చిన్న,రాజారాం,ప్రవీణ్,నాయకులు బరిగెల స్వామి,జెట్టబోయిన హరీష్, రిపీక ,వినయ్, ప్రణయ్,అజయ్,రాజు, వినయ్,శివ,సాంబయ్య,రాకేష్,భాస్కర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా దంపతులపై రూమర్స్ రావడం కొత్తేమీ కాదు

**-సోషల్ మీడియాలో కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవం**

**-వరంగల్ తూర్పు నుంచే కొండా సురేఖ పోటీ చేస్తుంది**

**-బీజేపిలో చేరుతున్నారని ప్రచారం కొందరికి పైశాచిక ఆనందం**

**-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**

వరంగల్, ఆగష్టు 09, ప్రభాతవార్త



కొండా దంపతులు బీజేపీ పార్టీలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో కొన్ని పత్రికల్లో వస్తున్న ప్రచారం కొందరికి పైశాచిక ఆనందం కలిగిస్తుంది మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తేల్చి చెప్పారు. ఈస ందర్భంగా కార్యకర్తలను అభిమానులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పత్రికల్లో కొన్ని న్యూ ఛానల్లో టీఆర్పి కోసం కొండా దంపతుల కథనాలు వాడుకోవచ్చని, కానీ అవగాహణ రహితమైన ప్రచారం చేయొద్దని కొండా దంపతులు బీజేపీలో చేరే ప్రసక్తే లేదని అటువంటి అవాస్తవమైన అయోమయానికి గురిచేసే లాంటి ప్రకటనలను నమ్మవద్దన్నారు. తాము నమ్ముకున్న కాంగ్రెస్ జెండా కిందనే కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని రానున్న ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుంచి కొండా సురేఖ పోటీచేస్తున్నారని తెలిపారు. ప్రజలు అభిమానులు, కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని, ప్రజల్లో కొండా దంపతుల ఆదరణ చూసి ఓర్వలేకనే అధికార పార్టీ నాయకులు చేసే చిల్ల రాజకీయాలు అని కొట్టిపారేసారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అందుకు కొండా దంపతులు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అధికార పార్టీ ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినాఊరుకునే ప్రసక్లే లేదని, ప్రజలు కష్ట సుఖాల్లో ఆపదలో కొండా దంపతులు ఎప్పుడూ ముందుంటారని హామీఇచ్చారు. ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గంలో ఉన్న అన్ని డివిజన్ల అధ్యక్షులు కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం మొక్కల పంపిణీ ప్రారంభం

**-మొక్కలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈదురి అరుణ విక్టర్**

మామునూర్, ఆగష్టు 09, ప్రభాతవార్త

హరితహారం కార్యక్రమంలో భాగంగా 43వ డివిజన్ మామునూర్ గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ శ్రీకారంచుట్టారు. మెప్మా అర్పిలు ప్రతి ఇంటికి మొక్కలు అందిస్తారని, ప్రతి కుటుంబం వారి ఇళ్లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోని పర్యావరణం, ఆరోగ్యంను కాపాడుకోవాలని కార్పోరేటర్ ఈదురు అరుణ్ విక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ పార్టీ అధ్యక్షులు అక్కపెల్లి స్పందన్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి సారయ్య వంశీ, శానిటేషన్ ఆఫీసర్ వెంకన్న మహిళా డివిజన్ ఉపాధ్యక్షురాలు వడ్డేపల్లి విక్టోరియా, గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు సింగారపు భాగ్యమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం

భీమదేవరపల్లి, ఆగష్టు 09, ప్రభాతవార్త



భీమదేవరపల్లి మండల కేంద్రంలో జాతీయ పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా పంపిణీ కార్యక్రమం ఎంపీడీఓ భాస్కర్ ఏర్పాగటు చేసిన సమావేశానికి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జీడీపటీసీ వంగ రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర భారత వజ్రోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర భారత వజ్రోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలోని జాతీయ జెండ ప్రతి ఇంటింటా ఎగురవేసేలా చూడాని స్వతంత్ర భారత కీర్తిని దశదిశల చాటుదామని పేర్కొంటూ ఈ రోజు నుంచి 22వర కు స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయితీ పరిధిలో క్రమం తప్పకుండా ఘనంగా నిర్వహించాలని సర్పంచ్‌లను కార్యదర్శిలతో పాతు మండల కేంద్ర అధికారులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఎంపీటీసీ రమా ఆంజనేయులు ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ వంగర ఎస్సై మౌనికారెడ్డి ఎంపీఓ నాగరాజ్ ఏపీఎం కుమారస్వామి ఏఈ శ్రీధర్ ముల్కనూర్ పంచాయితీ కార్యదర్శి పూర్ణ చందర్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పంచాయితీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

ఖిలావరంగల్, ఆగష్టు 09, ప్రభాతవార్త

1942 క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఆగస్ట్ ఉద్యమం అని కూడా అంటారని ఎస్ఎఫ్ఐ జిఆల్ల అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. మంగళవారం రంగసాయిపేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో మతోన్మాద బీజేపి ఆర్ఎస్ఎస్‌ను వ్యతిరేకించాలని అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఎటువంటి పాత్ర నిర్వహించకుండా నేడు బీజేపి ప్రభుత్వం తామే నిజమైన దేశభక్తులమని, స్వాతంత్ర పోరాట యోధులమని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతవనిలో ఏనాడు జాతీయ జెండాను ఎగురవేయాలని టీఆర్ఎస్, మతోన్మాది బిజేపి నేడు కేంద్రంలో స్వాతంత్ర ఉద్యమం గురించి దేశభక్తి గురించి తామే నిజమైన వారసులమని ప్రచారం చేసుకుంటుందని ఆయన విమర్శించారు. మాత్రమే పనిచేశారన్నారు. నాడు క్విట్ ఇండియా ఉద్యమంలో సుమారు లక్ష మందికి పైగా జైలుకు వెళ్లిన ఘటనలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని, హిందుత్వ వాదంతో మత ఘర్షణలను చేసే ఆర్ఎస్ఎస్ బీజేపి ఆనాడు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని, ప్రజలను మభ్యపెట్టేందుకే బీజేపి స్వాతంత్ర జాతీయవాదం లేవనెత్తుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి భారత రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా పరిపాలన చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిత్య, నరేష్, సుమన్, రంజిత్, దీపక్, ఇమ్రాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుకవాడ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-విష జ్వరాలు ప్రజ్వరిల్లే ప్రమాదం ఉంది**

**-పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**

**-33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్**

వరంగల్, ఆగష్టు 09, ప్రభాతవార్త



గత నాలుగు వారాలుగా కురుస్తున్న వర్షాల కారణంగా నగరంలోని కాలనీలు జలమయం కావడంతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం డివిజన్‌లోని పెరుకవాడ రైల్వే పనులు జరగడంతో నిలిచిన వర్షం నీరుతో వాడలోని ఇండ్లలోకి నీటితోపాటు బురద మట్టి పేరుకపోవడంతో కార్పోరేషన్ సిబ్బందితో దగ్గరుండి క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం రీత్యా లోతట్టు ప్రాంతం అయిన పెరుకవాడలో నీరు నిలిచి ఇండ్లలోకి రావడం జరుగుతుందని తూరునప ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రత్యామ్నాయ మార్గంకు కృషి చేస్తున్నామన్నారు. అప్పటి వరకు స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విషజ్వరాలు ప్రజ్వరిల్లే అవకాశం ఉంటుందని తక్షణమే వైద్యుల సలహా తీసుకోవాలని చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి గుంటలు మ్యాన్ హోల్స్,లో పిల్లలు పడిపోయే అవకాశం ఉందని వర్షాకాలం కారణంగా అవసరం అయితేనే బయటకు రావాలని, ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేతో మాట్లాడి పరిష్కరస్తినని తెలిపారు. నిత్యం వేడి నీళ్ల తాగడానికి ప్రయత్నం చేయాలని, వేడి వంటకాలు తినేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. కాలనీలో నిత్యం దోమల మందు పిచికారీ చేయాలని, మోరీలు కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని బల్దియా సిబ్బందిని ఆదేశించారు.

# జనగామ వార్త

## ప్రజలను ఆకట్టుకున్న శూర్పనఖ వేషధారణ



**పాలకుర్తి, ఆగస్టు9, ప్రభాతవార్త:**
మొహరం పర్వదినం సందర్భంగా శూర్పనఖ వేషధారణ ప్రజలను ఆకర్షించింది. శూర్పనఖ వేషధారణ గ్రామంలో పి.చారగొండ్ల మడిగా కోకిల సెంటర్బుచ్చిరెడ్డి హాస్పటల్ మీదుగా రాజీవ్ చౌరస్తాలోని అన్ని వీధుల నుంచి గుడివాడ చౌరస్తా నుంచి గ్రామపంచాయతీ మీదుగా వేషధారణ సాగింది. గ్రామంలోని పిల్లలు, పెద్దలు మహిళలు విచిత్ర వేషధారణ చూసేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సూర్పనఖ వేషధారణ చూసేందుకు అధికసంఖ్యలో ప్రజలు తరలి వచ్చి ఆనందోత్సవం వ్యక్తంచేశారు. వేషధారణ శూర్పనఖగా బండిరాజు, లక్ష్మణునిగా మెరుగు మల్లేశ్ ధరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 40సంవత్సరాలుగా మొహరం సందర్భంగా గ్రామంలో మానాన్న బండి కొండయ్యచేసేవాడని నూతనంగా వేషధారణ మేం వేస్తున్నట్లు చెప్పారు.

## ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలి



**లింగాలఘణపురం,ఆగస్టు9, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీలకు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సమక్షంలోజాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రతీ ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయజెండాను ప్రతీ ఇంటిమీద ఎగురవేయాలి

**జనగామ, ఆగస్టు9, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాపార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్రెడ్డి ఆధ్వర్యంలో జాతీయజెండా పార్టీ కార్యకర్తలు అందరికి అందచేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయజెండాను ప్రతీ ఇంటిమీద ఎగురవేయాలని కోరారు. ప్రజాసంగ్రామ యాత్ర గురించి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి రావడం జరిగిందని, బండిసంజయ్ ప్రజాసంగ్రామయాత్రకు 24బృందాలుగా ఏర్పాటు చేసి బృందాల వారిగా బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. స ంగ్రామ యాత్రకు అత్యధికసంఖ్యలో కార్యకర్తలు సహకారంతో కొత్తగా చేరికలు, బూతుల వారిగా ప్రజాసంగ్రామ యాత్రకు తరలివచ్చే విధంగా కార్యాచరణ సిద్ధంచేశారు.

ఈకార్యక్రమంలోజనగామ జిల్లా ఇన్చార్జి పాపారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరికొండ విద్యాసాగర్రెడ్డి, కేవీఎల్ఎన్.రెడ్డి,ఉడుగుల రమేష్, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, శ్రీనివాస్, ముక్కెర తిరుపతిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి సౌడరమేష్, శివరాజ్యాదవ్, కర్రి శ్రీనివాస్రెడ్డి, జిల్లాప్రచార కర్యాదర్శి పెద్దోజు జగదీష్, నాగరాజు, మహేందర్రెడ్డి, రామ్మోహన్రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, క్రాంతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు9, ప్రభాతవార్త:**
మండలంలోని తానేధార్ పల్లి గ్రామంలో జీఆర్ఎల్వారి సహకారంతో ఐసీసీవైడబ్ల్యు మినిస్ట్రీస్, ఫెయిత్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన స్త్రీల ఉచిత వైద్యశిబిరం ను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ని ఎమ్మెల్యే సందర్శించి డాక్టర్లను వివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా పునఃనిర్మాణం చేయడంలో భాగంగా ఆరోగ్య తెలంగాణగా తయారుచేయడమే సీఎంకేసీఆర్ లక్ష్యం అన్నారు. అదేవిధంగా జీఆర్ఎల్ వారి సహకారంతో ఐసీసీవైడబ్ల్యు మిని ట్రీస్, ఫెయిత్టెంపుల్ లాంటి స్వచ్ఛంద సేవాసస్థంలు ఉచిత మెగా హెల్త్క్యాంపులు నిర్వహించడం ముఖ్యంగా స్త్రీలకోసం ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మార్కెట్ వైస్చైర్మన్ చల్లా చందర్రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు కంసాని రాజు, జిల్లానాయకుడు మాచర్లరఘు రాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి



**జఫర్గడ్, ఆగస్టు9, ప్రభాతవార్త:**
ఈనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జఫర్గడ్ ఎస్ఐ బి.మాధవ్గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు కేసులను ఈ లోక్ అదాలత్లో పరిష్కరించుకోవచ్చునన్నారు. అలాగే చిన్నచిన్న కారణాల వల్ల నమోదు అయినకేసులను ఇరువర్గాలు మమేకమై పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. నోపార్కింగ్ కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యంసేవించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు వంటివి జరిమానా చెల్లించి పరిష్కరించుకోవచ్చునని పేర్కొన్నారు. కేసు ఉండడం వల్ల దానివల్ల శ్రమ, ఖర్చు ఉంటుందని, కావున ఈజాతీయ లోక్ అదాలత్ను వినియోగించుకుని ప్రశాంతంగా ఆనందంగా ఉండాలని కోరారు. అలాగే జఫర్గడ్ పోలీస్స్టేషన్ కోరు ్టపరిధి వరంగల్నుంచి జనగామ కోర్టుకు మార్చారని, అందరు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## పాలకుర్తిలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు9, ప్రభాతవార్త:**
యువజన కాంగ్రెస్ 62వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలిమెట్టు యూత్ కా ంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులు అయ్యారని, రాబోయే రోజుల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి కృషిచేయాలని కోరారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా యువత సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్నాయక్, ఎం.హరీష్, నాయకులు సురేష్నాయక్, పెద్దికృష్ణమూర్తి, కారుపోతుల శ్రీనివాస్, గాదెపాక భాస్కర్, అశోక్, సుధీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:**
మండలంలోని రఘునాథపల్లిలో ఘనంగా 63వ యూత్కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి. ముందుగా బస్టాండ్ నుంచియువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేలుళ్లతో డీజేపాటలతో ఇందిరగాంధీ విగ్రహం వరకుర్యాలీ తీశారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, మండల అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీలు మాజీ ప్రధాని ఇందిరగాంధీ విగ్రహానికిపూలమాలలు వేసి యూత్కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, జిల్లాసీనియర్నాయకులు గాదె మహేందర్రెడ్డి, ఖిలాషాపురం గ్రామసర్పంచ్ ముప్పిడి శ్రీధర్, మండల ఎంపీటీసీలు అల్లిబిల్లి క్రిష్ణ, పేర్ని ఉష రవి, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ కడారిచిన్ననాగేష్, మండల యూత్నాయకులు చిటకోయిల హరీష్,ఉపాధ్యక్షులు కండ్లకోల్ల కిషన్, మండల యువజన నాయకులు ఇరుగు క్రాంతి కంచనపల్లి యూత్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి జానీ, ఆనంద్,పుల్ల విక్రమ్గౌడ్, చాట్లమధు, చిన్నరామ్స్, కొలిపాక మహేష్, శ్రీకాంత్, సాంబరాజు సంతోష్, అజయ్,భార్గవ్, సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

## రమేష్ చంద్రను పరామర్శించిన టీఎస్మాజీ చైర్మన్ డాక్టర్ రాకేష్

**జనగామ, ఆగస్టు9, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త మాదంశెట్టి రమేష్ చంద్ర కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమల్ల రాకేష్ పరామర్శించారు. మంగళవారంజనగామకు చేరుకున్న డాక్టర్ చిరుమల్లరాకేష్ ప్రముఖ పారిశ్రామిక వేత్త మాదంశెట్టి లోఈ్మనారాయణ, రమేష్ చంద్రకుటుంబాన్ని పరామర్శించారు. గత శనివారం అను ఐస్క్రీం కంపెనీ యజమాని మాదంశెట్టి రమేష్చంద్ర మాతృమూర్తి మాదంశెట్టి అన్నపూర్ణ మరణించినవిషయం తెలుసుకుని వారికుటుంబ సభ్యులను పరామర్శించారు.



## ఘనంగా మొహరం పండుగ వేడుకలు

**జఫర్గడ్, ఆగస్టు9, ప్రభాతవార్త:**
జఫర్గడ్ మండలంలోని పలు గ్రామాల్లో మొహరం పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ముస్లింలు మొహరం పండుగ ఈద్గా వద్దప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం పాలు వాడల్లో పర్లీతో ఊరేగింపునిర్వహించారు. అలాగే కూనూరు గ్రామంలో మొహరం పండుగ పురస్కరించుకుని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో పీరీల పండుగ సందర్భంగా మసీదుకు డప్పులను ముస్లిం సంఘం అధ్యక్షలుకుటీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి, గౌడసంఘం అధ్యక్షుడు చిర్రా చందర్గౌడ్ అందచేశారు. కార్యక్రమంలో కోరుకొప్పుల సమ్మయ్య, గడ్డం శ్రీఇనవాస్గౌడ్, మోడెం కృష్ణగౌడ్, మోడెం అశోక్ పాల్గొన్నారు.






## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### కాటారం డిఎస్పి బోనాల కిషన్



**కాటారం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

జాతీయ లోక్ అదాలత్‌ను కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాటారం డిఎస్పి బోనాల కిషన్, కాటారం, మహదేవపూర్ సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్ సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు ఆవేశంలో చిన్నచిన్నగా కొట్టుకున్న కేసులు, తిట్టుకున్న కేసులు సంధి మార్గంలో రాజీ కావడానికి కోర్టు ఈనెల 13వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. కావున జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని పోలీస్ స్టేషన్‌లో పెట్టుకున్న కేసులను కోర్టులో రాజీ కావాల్సిందిగా పిలుపునిచ్చారు.

## మిషన్ భగీరథ కాటారం సబ్ డివిజన్ ఏర్పాటు

-అధ్యక్షునిగా మాచర్ల వెంకటేశ్వర్లు



**కాటారం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మిషన్ భగీరథ కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్ మరియు పలిమెల మండలాలను కలుపుకొని కాటారం సబ్ డివిజన్ కార్మిక సంఘంను మంగళవారం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షునిగా మాచర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునిగా గొర్రె విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంగధరి శ్రీధర్, కోశాధికారిగా రంగు భరత్, గౌరవ అధ్యక్షునిగా మహేందర్, సహాయ కార్యదర్శిగా గడిపెల్లి వెంకటరాజ్, మీడియా ఇంచార్జ్‌గా పాడి సురేష్, సలహదారునిగా తోట శేఖర్‌తో పాటు సభ్యులను నియమించుకున్నట్లు ప్రకటించారు.

## జాతీయ జెండాలతో విఆర్ఏల నిరసన

-16వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె



**కాటారం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరం మంగళవారం 16వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జాతీయ జెండాలతో విఆర్ఏలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్ మాట్లాడుతూ..దేశమంతా స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాల సందర్భంగా ఆజాద్ కా అమృత్ దినోత్సవాల పేరుతో పండుగ జరుపుకుంటుంటే రాష్ట్ర వ్యాప్తంగా 23వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు మాత్రం అణగారిని వర్గాలకు చెందిన పేదవారు సిఎం ఇచ్చిన హామీలు నెరవేరక 16రోజుల నుండి నిరవధిక సమ్మెలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైన సిఎం కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలుపర్చి 23వేల కుటుంబాలలో ఆజాద్ కా అమృత్ దినోత్సవాల సంబురాలు శాశ్వతంగా నింపాలని కోరారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ బొడ్డు సతీష్, జాక్ మండల కమిటీ చైర్మన్ పట్టి లక్ష్మయ్య, భక్తు రాజశేఖర్, పప్పుల రాజేశ్వర్, గజ్జెల సమ్మయ్య మరియు విఆర్ఏలంతా పాల్గొన్నారు.

## గ్రామాల్లో జాతీయ జెండాల పంపిణీ

**మహాముత్తారం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి, పెగడపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు దూలం మల్లయ్య గౌడ్, కొర్ర వినోద్-జగపతి నాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు సంపత్, దేవేందర్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దేశ నిర్మాణంలో కాంగ్రెస్ త్యాగం వెలకట్టలేనిది..

### ఆజాదీకా గౌరవ్ యాత్రలో కాంగ్రెస్ నాయకులు



**మల్హర్‌రావు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ త్యాగం వెలకట్టలేనిదని బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కలిగించేందుకు ఎంతో మంది త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించడం వల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. 75వ స్వాతంత్ర ఉత్సవాల సందర్భంగా ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో మంగళవారం మండలంలోని పెద్దతూండ్లలో ఆజాదీకా గౌరవ్ యాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులు జెండా ఆవిష్కరణ చేసి పాదయాత్ర నిర్వహించి కిషన్‌రావు పల్లె, అడ్వాలపల్లి, శీతలబోడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ త్యాగాన్ని, అభివృద్ధి పనులను ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జెడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ మమత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రాహూల్, బొబ్బిలి రాజు గౌడ్, ఉదయ్ పటేల్, రాజు నాయక్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ఉన్నతి కోసం కృషి చేసిన ఘనత కాంగ్రెస్‌దే

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభం



**కాటారం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

దేశ ఉన్నతి కోసం కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని గుండ్రాత్‌పల్లి నుండి గంగారం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్రను నిర్వహించారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్రను నేటి తరానికి తెలియజేస్తూ కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రలో ముందుకు సాగారు. స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం చేపడుతున్న పాదయాత్రలో భాగంగా గ్రామ గ్రామాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ అవగాహన కల్పించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, సర్పంచ్‌లు దేవేందర్ రెడ్డి, అశోక్ కుమార్, రమేష్ రెడ్డి, రవికుమార్, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, నాయకులు చీమల రాజు, కొట్టె శ్రీహరి, కుంభం రమేష్ రెడ్డి, శ్రీకాంత్ నాయక్, మేడిపల్లి కిరణ్, దుర్గం రాజబాపు, కాసగోని శశి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు



**భూపాలపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త**

చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంకు వెళుతున్న సేవాలాల్ సేన నాయకులను ముందస్తుగా భూపాలపల్లిలో పోలీసులు అరెస్ట్ చేశారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు రాజునాయక్‌తో పాటు ఇతర గణపురం మండలంకు చెందిన నాయకులు హైదరాబాద్‌కు తరలివెళుతున్న క్రమంలో భూపాలపల్లి ఎస్ఐ నరేష్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## మల్హర్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్

-ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ



**మల్హర్‌రావు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరియు మండలంలోని మల్లారం, వల్లెంకుంట, కొయ్యూరు, కొండంపేట, చిన్నతూండ్ల, రుద్రారం తదితర గ్రామాల్లో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జాతీయ జెండాను 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జెడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, ఎంపిడిఓ నరసింహామూర్తి, ఎంపిఓ విక్రమ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాతీయత భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాటారం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం కాటారం మండలకేంద్రంలోని రైతువేదికలో మరియు కొత్తపల్లి, మేడిపల్లి గ్రామాలలో మండల ప్రత్యేకాధికారి మహమ్మద్ అక్బర్ ఖాన్‌తో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు కలిసి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. అదేవిధంగా ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం.మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్‌లు తోట రాధమ్మ, సుధాకర్, రఘురాం, కాటారం ఎంపిటీసీ తోట జనార్దన్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు షగీర్ ఖాన్, రాకేష్, జ్యోత్స్న, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సమరయోధుల త్యాగల ప్రతిఫలమే..స్వాతంత్ర్య సంబురం



మొగుళ్ళపల్లి, ఆగష్టు 9, ప్రభాతవార్త
దేశ స్వాతంత్ర్యం కొరకు ఏంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణత్యాగ్యాలు చేశారని, వారి త్యాగల ప్రతిఫలమే నేటి స్వాతంత్ర్య సంబురమని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారయణ రావు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 75 కిలోమీటర్ల చేపట్టనున్న ఆజాదికి పాదయాత్రను జిల్లా అద్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి తో కలిసి గండ్ర సత్యనారయణ రావు మంగళవారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ప్రారంభించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ..సమర యోధుల త్యాగాలను వృధా కానివ్వకుండా దేశ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలపార్టీ అద్యక్షుడు ఆకుతోట కుమార స్వామి, ఇస్లావత్ దేవన్, దబ్బేట రమేశ్, తక్కళ్ళపల్లి రాజు, పోలినేని లింగరావు, మండ రవిందర్, బండి సుదర్శన్ గౌడ్, రఫి, సదన్ రెడ్డి, సుదాకర్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గోన్నారు.

# ఇంటింటికి జాతీయ జండా కార్యక్రమం

భూపాలపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త
ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ బిర్రు శ్రీనివాస్ అద్యక్షతన ఇల్లందు క్లబ్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకర చేతుల మీదుగా చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ జాతీయ జండాను స్వీకరించారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇండ్లపై జాతీయ జండాను ఎగురవేయాలని కలెక్టర్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. అనంతరం చైర్ పర్సన్ వెంకటరాణి మాట్లాడుతూ భారత గడ్డపై పుట్టిన ప్రతి పౌరుడు రాబోయే తరానికి స్పూర్తిని ఇచ్చే విధంగా జాతీయ జండాను తమ ఇండ్లపై ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు పాల్గోన్నారు.



# కొనసాగుతున్న విఆర్ఏల సమ్మె



మొగుళ్ళపల్లి, ఆగష్టు 9, ప్రభాతవార్త
హామీలను అమలు చేయాలని కోరుతూ తహాశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంకు 16వ రోజుకు చేరుకుంది. విఆర్ఏల జాక్ నాయకులు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ క్రమబద్ధికరణ, పేస్కేలు, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ సంక్షేమ పథకాన్ని అమలు చేసే క్రమంలో పగలు, రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు పరమేశ్వర్, చంద్రకాంత్, రవి, రాకేశ్, సారయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో జాతీయ జండాల పంపిణీ



కోల్‌బెల్ట్, ఆగస్టు09, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి మునిస్పాలిటి పరిధిలోని 16వ వార్డులో మంగళవారం కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ జాతీయ జండాలను పంపిణీ చేశారు. మెప్మా, ఎస్ఎల్ఎఫ్ ఆద్వర్యంలో ఇంటింటికి వెళ్లి జాతీయ జండాలను అందజేసి ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట మమత, అనిత, శిరీష, రాజేశ్వరి, విజయ, సముద్రాల అజయ్ పాల్గోన్నారు.

# స్వాతంత్ర సమరయోధునికి సన్మానం

మొగుళ్ళపల్లి, ఆగష్టు 9, ప్రభాతవార్త
మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు గండ్ర లింగరావును మంగళవారం ఆర్డీవో శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫిసర్ సునిత చేతుల మీదుగా రాష్ట్రపతి భవన్ నుండి వచ్చిన శాలువతో గండ్ర లింగరావును వారి ఇంటి వద్ద సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ..క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో 9 మంది ఎంపికయ్యారన్నారు. జిల్లా నుండి లింగరావు ఎంపిక కావడం పట్ల హర్షం వక్తం చేశారు. దేశ ప్రజలందరు స్వేచ్ఛగా ఉండగలుగుతూన్నారంటే అందకు స్వాతంత్ర్య సమరయోధుల చలవేన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సుమన్, ఎంపిడివో కిష్ణవేణి, ఆర్ఐ సురేందర్ రెడ్డి, జెడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి, సర్పంచ్ బలుగూరి తిరుపతి రావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, ఎంపివో శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు




ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎ స్టాలిన్

కోల్‌బెల్ట్, ప్రభాతవార్త
విద్యారంగంను పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు ఎస్ఎ స్టాలిన్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా 3వ మహాసభలు రావినారాయణరెడ్డి భవన్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ రాష్ట్ర అద్యక్షుడు కొరిమి రాజ్‌కుమార్ జండాను ఆవిష్క రించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభకుక అద్యక్ష వర్గంగా రేణుకుంట్ల ప్రవీణ్, జడల రాజేశ్వరి వహించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఆవిర్భవించి దేశ స్వాతంత్ర్య పోరాటంలో సమరశీల పోరాటాలు నిర్వహించిందని, దేశంలో విద్యార్థుల సమస్యల కోసం ఆవిర్భవించిన మొట్టమొదటి సంఘం అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం విద్యారంగ సమస్యలపై నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తూ 86 ఏళ్ల పాటు సుధీర్ఘ పోరాట, ఆందోళన కార్యక్రమాలను నిర్వహించిందని అన్నారు. దేశ అభివృద్ధిని నిర్ధేశించే విద్యారంగంను పాలక ప్రభుత్వాలు పూర్తిగా కార్పోరేట్ కబంద హస్తాల్లో విద్యారంగం వెళ్లిందని అన్నారు. విద్యారంగంకు సరపడా బడ్జెట్‌ను కేటాయించటం లేదని, కోఠారి కమీషన్ సిఫారసు ప్రకారం కేంద్ర జీడిపిలో 6 శాతం, బడ్జెట్‌లో 10, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం కేటాయించాలని నిభందనలు ఉన్నప్పటికి అమలు చేయటం లేదని ఆరోపించారు. విద్యారంగంను కార్పోరేట్ శక్తులకు అప్పగించటం కోసం బడ్జెట్‌లో కోత విదిస్తున్నారని, కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానం ద్వారా దేశంలో ఆశాస్త్రీయత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యా కార్పోరేటీకరణ, విద్యా కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని అన్నారు. మన ఊరు మన బడి పేరుతో నిధులను సమీకరిస్తున్నారే తప్ప పాఠశాలల అభివృద్ధికి కేటాయించటం లేదని అన్నారు. పాఠశాలలు అస్తవ్యస్తంగా మారాయని, సరైన భోదన సిబ్బంది, పాఠ్యపుస్తకాల పంపిణీ, మౌళిక సదూపాయాలు కల్పించటం లేదన్నారు. విద్యారంగం సమూల మార్పు కోసం విద్యార్థులు అలుపెరగని పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ సభలో నాయకులు క్యాతరాజు సతీష్, పోతుకు ప్రవీణ్, నేరేళ్ల జోసప్, మెట్టు అనిల్‌కిరణ్, మారవేని రమేష్, పోతుల పవన్, టేకుమట్ల సందీప్, సాదుల కమల, సాకేత్‌రెడ్డి, అక్షయ, వేల్పుల రాజేందర్, గుండారపు సాయి, శ్రావన్ పాల్గోన్నారు.

# ప్రతి ఇంటా జాతీయ జండా ఎగురవేయాలి

భూపాలపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త
స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా దేశభక్తిని చాటడం కోసం ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అద్యక్షుడు కన్నం యుగదీశ్వర్ అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 4వ వార్డులో ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగురవేయాలని కోరుతూ జండాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న క్రమంలో జాతీయ స్పూర్తిని చాటడం కోసం దేశ ప్రజలంతా ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని దేశ ప్రధాని నరేంద్రమోడి పిలుపు ఇవ్వటం జరిగిందని అన్నారు. దేశ ప్రజలంతా ఈనెల 13న ప్రతి ఇంటిపై జండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ముత్యాల శ్యాం, కార్యాలయ కార్యదర్శి ఉనుకొండ రామక్రిష్ణ, వేణుగోపాల్, వేషాల సత్యవతి, కడారి మాలతి, బూర పద్మ పాల్గోన్నారు.



# 16వ రోజుకు చేరిన విఆర్ఏల నిరాహార దీక్షలు



భూపాలపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త
విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 16వ రోజుకు చేరాయి. కాగా 16వ రోజు సహపంక్తి భోజనం చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా తరాలరమేష్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల రాజు, కల్వల శ్రీనివాస్, పక్కల మొగిలి, పొనగంటి మోహన్‌బాబు, రమేష్, రవి, రాజుకుమార్, సమ్మయ్య, రమేష్, రాజేష్, వరుణ్, శ్రావన్, రజిత, రాజయ్య, సాయిలు, బిక్షపతి, గిరి, సమ్మక్క, శంకరమ్మ పాల్గోన్నారు.

## జాతీయత భావాన్ని పెంపొందించుకోవాలి

**గార్ల, ఆగస్టు9 ప్రభాతవార్త:**
దేశభక్తిని, జాతీయత భావాన్ని పునికిపుచ్చుకోవాలని జడ్పిటిసి జాటోత్ ఝూన్సిలక్ష్మీ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని భద్రాద్రి థియేటర్‌లో ఎంపిపి మూడ్ శివాజిచౌహన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న, మండల అధికారులతో కలిసి జాతీయజెండాను ఊపి గాంధి సినిమా ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా స్వతంత్ర ఉద్యమ పోరాట ఘట్టాలు అందులో జాతీయ నాయకుల పోరాటాలు ప్రతివిద్యార్థికి తెలియాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యంతో థియేటర్‌లో గాంధి సినిమాను ప్రదర్శించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్ణయించిన బయ్యారం మండలంలోని పాఠశాలల, స్థానిక పాఠశాలల విద్యార్థులు, సంబందిత ఉపాధ్యాయులు గాంధి చిత్రాన్ని తిలకించినట్లు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల విద్యాధికారి బి.పూల్‌చంద్, ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ ఈ.రాము, డిప్యూటి తహశీల్దార్ వీరన్న, ఎంపిఓ కుమారస్వామి, మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, పాఠశాలల ప్రదానోపాద్యాయులు, ఉపాద్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.



## జాతీయస్థాయి పరీక్షలో ప్రతిభ చాటిన గార్ల విద్యార్థి వినయ్

**గార్ల, ఆగస్టు9 ప్రభాతవార్త:**
జాతీయ స్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన జెఈఈ మేయిన్స్ పరీక్షలో మండల కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థి ఎడారి వినయ్ ప్రతిభ కనబరిచి తన సత్తాచాటారు. సోమవారం ప్రభుత్వం విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి 97.5శాతం మార్కులు సాధించి జాతీయస్థాయిలో జనరల్ విభాగంలో 5722ర్యాంకు సాధించాడు. మండల కేంద్రంలోని తహశీల్దార్ బజార్‌కు చెందిన ఎడారి వినయ్ నిరుపేద కుటుంబంలో పుట్టి, తండ్రి వెంకటేశ్వర్లు చిన్నతనంలో చనిపోవడంతో తల్లిసంధ్య కూలీనాలికి వెళ్ళి కొడుకును చదువించుకుంటుంది. చిన్నతనం నుండియే కష్టపడి చదువుతు పాఠశాలలో ప్రతిభ కనబరుస్తు 6వ తరగతి నుండి 10వ దతరగతి వరకు కారేపల్లిలోని ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో చదివి 10వతరగతిలో 10కి 10జిపిఏ పాయింట్లు సాధించినట్లు, డిఆర్‌డిఏ ద్వారా ఉచితంగా రెజోనెన్స్ ప్రవేటు కళాశాలలో సీటు సంపాదించి ఇంటర్ ఫలితాల్లో 988మార్కులు సంపాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. నిరుపేద కుటుంబంతో పాటు తండ్రి లేకపోవడం తల్లి పడుతున్న కష్టాన్ని గుర్తించి మంచి ర్యాంకు సాధించడం పట్ల తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయాయని, ప్రముఖులు, ఉపాద్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించి భవిష్యత్‌లో ఉన్నత చదువులను మంచి మార్కులతో పూర్తి చేసి మండల పేరును, తల్లిపేరును నిలపాలని సూచించారు.



## స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

**గార్ల, ఆగస్టు9 ప్రభాతవార్త:**
భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన 75సంవత్సరాల సందర్భంగా ఘనంగా జరుపుకునే స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలలో ప్రతిఒక్కరు విధిగా భాగస్వాములై జాతీయత భావాన్ని చాటాలని జడ్పిటిసి జోటోత్ ఝూన్సిలక్ష్మీ కోరారు. ప్రతిఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల అధికారులతో కలిసి త్రివర్ణపతాకాలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు 75వ స్వతంత్ర భారత జ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలను ఈనెల 22వరకు వైభవంగా జరుపుకోవాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతిఇంటిపై జాతీయజెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు. ఈకార్యక్రమంలో మేజర్ సర ్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ ఈ.రాము, మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపిఓ కుమారస్వామి, ఉపసర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరావు, వార్డుసభ్యులు పల్లెపంగు నాగరాజు, గ్రామశాఖ అద్యక్షులు కుమార్‌గౌడ్, పాలేరు వెంకటేశ్వర్లు, గుగులోత్ చాంద్‌మల్, తదతరులున్నారు.



## సుభద్రమ్మ సేవలు భావితరాలకు స్పూర్తిగా నిలుస్తాయి

**గార్ల, ఆగస్టు9 ప్రభాతవార్త:**
పార్టిలోనే కాక అందరిలో అమ్మగా ఆప్యాయత పిలవబడిన సుభద్రమ్మ సేవలు భావితరాలకు స్పూర్తిగా నిలుస్తాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. వర్థంతి సందర్బంగా మంగళవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో మండల పార్టి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వర్థంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సిపిఎం సీనియర్ నాయకులు మంగపతిరావు పేదవిద్యార్థులను చేరదీసి వసతిగృహం ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందించే కార్యక్రమంలో ఆమే సేవకురాలుగా విద్యార్థులకు భోజనం అందిస్తు అమ్మలా లాలన ప్రేమను చాటుతు విద్యలో విద్యార్థులను ప్రోత్సహించేవారని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు అండగా ఉంటు కూలీల పోరాటాలలో ముందుండి పోరాటాలు నిర్వహించారని, వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యులతో మాట్లాడి వైద్యం అందించడంలో దగ్గరుండి సేవలు అందించడంలో ఎంతో కృషిచేశారన్నారు. తుదిశాస్వవరకు ఎర్రజెండా పార్టికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈకార్యక్రమంలో కందునూరి ఈశ్వరలింగం, అలవాల రామకృష్ణ, సత్యవతి, చింత మౌనిక, రేకంశ్రీను, కె.రామకృష్ణ, ఉమా, భిక్షం, తదితరులున్నారు.




## ఇంటింటిపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలి

**గార్ల, ఆగస్టు9 ప్రభాతవార్త:**
దేశం స్వాతంత్ర్యం పొంది 75సంవత్సరాల సందర్బంగా దేశప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి దేశభక్తిని చాటాలని బిజెపి మైనార్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావూక విమల్‌కుమార్ జైస్ కోరారు. భారత స్వతంత్ర ద్విసప్తాహం వజ్రోత్సవ వేడుల్లో భాగంగా ప్రధాని ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో బిజిపి మండల నాయకుతో కలిసి ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణి చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశప్రధాని నరేంద్ర మోడి ఆదేశాల మేరకు అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్‌ఘర్ తిరంగా అభియాన్ ప్రచార కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించి 300జెండాలను పంపిణి చేసినట్లు తెలిపారు. ఆగస్టు 13నుండి 15వరకు జరిగే స్వతంత్ర వేడుకల్లో ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని, ఇంటింటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయత, దేశభక్తిని చాటాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు జస్వంత్ ఠాగూర్, మండల నాయకులు దేవా, నాగేంద్రబాబు, రాము, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కృషి పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు

**గార్ల, ఆగస్టు9 ప్రభాతవార్త:**
కృషి పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరుపేద కుటుంబానికి చెందిన ఎడారి వినయ్ నిరూపించాడని అంబేద్కర్ యువజ



నసంఘం జిల్లా నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జెఈఈ మేయిన్స్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఆల్‌ఇండియాలో జనరల్ విభాగంలో 5722ర్యాంకు సాధించి సత్తాచాటిన మండల కేంద్రంలోని తహశీల్దార్ బజార్‌కు చెందిన ఎడారి వినయ్‌ను నివాసంలో కలిసి పుష్పగుచ్చాలు, పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఇదే స్పూర్తిని కనబరిచి భవిష్యత్‌లో ఉన్నత చదువులను పూర్తిచేసి ఉన్నతస్థాయిలో నిలిచి సమాజంలో యువతకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శివకృష్ణ, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## టీఆర్ఎస్ నాయకుడికి ఆర్థిక సాయం అందజేత

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని టీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు భట్టు



రమేష్ తల్లి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి టీఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు కాకుల మర్రిమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయగా, అట్టి నగదును మంగళవారం కాకులమర్రి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, బాస పుల్లయ్య, తాడూరి రఘు, ఎజాజ్, భాస్కర్‌బాబు, పర్వతాల ముత్తయ్య, పర్వతాల లాలయ్య, వావిలాల ముత్తయ్య, వార్డు మెంబర్లు ఎర్రల్ల సారయ్య, చిప్ప నాగరాజు, నాగ సాగర్, దడిగల లక్ష్మణ్, బాసాని శేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ గీతాలాపన కార్యక్రమం

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం బస్టాండ్ ఆవరణలో కంట్రోలర్ చల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బస్సు డ్రైవర్లు, కండక్టర్‌లు, ప్రయాణి కులు జాతీయ గీతాలపానన చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 'ఆజాదిక అమృత్ మహోత్సవం' నిర్వహణలో భాగంగా అధికారుల ఆదేశాల మేరకు జాతీయ గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.



## ఇంటింటికి జాతీయ జెండా ఎగురాలి

**నర్సింహులపేట,ఆగష్టు 9,ప్రభాతవార్త**

ఇంటి ంటి కి జాతీయ జెండా ఎగురవేయాలని స్థానక సర్పంచ్ వేముల రజితారెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...75వ స్వతంత్ర వజ్రోత్స వాలను ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈ నెల 8నుండి 21వరకు నిర్వహిస్తున్న ఉత్స వాల్లో ఇంటింటికి జెండాలు ఎగురవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్ల నాగన్న,వార్డు సభ్యులు మదార్,పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్,వెలుగు సిసి బీముడు,వోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి చట్టాలను కాలరాస్తున్న కేంద్రం




**నర్సంపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసి పోరాట దినం ఆగష్టు 9 సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసి సంపదను,అటవీ భూములను కార్టోరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు మోబీ ప్రభుత్వం చేపట్టిన షెడ్యూల్ ప్రాంత చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆగస్టు 1 నుండి 9 వరకు నిరసన ప్రదర్శనలకు పిలుపునివ్వడం జరిగింది. ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం సదస్సు నిర్వహంచడం జరిగింది.అనంతరం కార్పొరేట్ కంపెనీలకు షెడ్యూల్ ప్రాంతంలోని లక్షల ఎకరాల భూములను,ఖనిజ సంపదను కట్టబెట్టే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.పోడు పట్టాల కోసం పెట్టిన దరఖాస్తులను పరిశీలంచి అడవులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని, పోడు వ్యవసాయ హూములకు రైతుబంధు పథకం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు.పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదీవాసీ గిరిజనులకు ఆటంకం కల్పించకుండా,ఆదివాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.అడవి సంరక్షణ చట్టం,అటవీ హక్కుల గుర్తింపు చట్టం,1బై70 తదితర షెడ్యూల్ ప్రాంతాల రక్షణ చట్టాలకు చేస్తున్న సవరణలను వెనుకకు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, నాయకులు పసుపుల సన్నీ, గోవిందు రాజేందర్, జంపన్న పరమేష్, ఎఐకెఎంఎస్ డివిజన్ నాయకులు భద్రాజీ, సూరయ్య, పివైఎల్ నాయకులు భిక్షపతి, సురేష్, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు తక్షణమే పే స్కేల్ జీవోను విడుదల చేయాలి



**నర్సంపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త**

వీఆర్ఏల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ ఆదేశాల ప్రకారం నర్సంపేట తహసీల్ధార్ కార్యాలయంలో 16వ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు.ఇట్టి సమ్మెను ఉద్దేశించి వీఆర్ఏల జేఏసీ మండల చైర్మన్ బిర్రు సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 23000 మంది వీఆర్ఏలు సమస్యల పరిష్కారం కొరకు సమ్మె చేస్తుంటే ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు.స్వయానా ముఖ్యమంత్రి వీఆర్ఏల సమస్యలను అర్థం చేసుకొని అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు పే స్కేల్ కల్పిస్తామనీ మరియు అర్హులకు ప్రొమోషన్స్,55 సంవత్సరాలు పూర్తి అయిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించడం జరిగింది.కాని హామి ఇచ్చిన 2 సంవత్సరాలు పూర్తి కావస్తున్న హామి ఇప్పటి వరకు నెరవేరలేదు.ప్రభుత్వం వేంటనే స్పందించి సీఎం ప్రకటించిన విధంగా ప్రభుత్వం వీఆర్ఏలకు తక్షణమే పే స్కేల్ జీవో విడుదల చేయాలని, అలాగే అర్హులైన వీఆర్ఏలందరికీ ప్రమోషన్ కల్పించాలి మరియు 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, అనిల్, పురుషోత్తం, శోభ, రమాదేవి, నాగదీప్తి మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిపై అడిదే హాక్కు మాకులేదా ?



**నర్సింహులపేట,ఆగష్టు 9,ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధిపై అడిదే హాక్కు మాకులేదా ?అని,గ్రామాభివృద్ధిపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా..! అని మండలంలోని పెద్దనాగారం స్టేజి తెరాసా గ్రామపార్టీ అధ్యక్షులు అల్లిపురపు రవీందర్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పెద్దనాగారం సే ్టజీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రతి బుధవారం నిర్వహించే వారసంత చిరు వ్యాపారులతో వచ్చే ఆదాయంను ఎస్టీఓలో జమచేయాలని,వారంతపు సంత నిర్వహాణతో వచ్చే వ్యర్ధపదార్ధలను తొలగించాలని గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం ఏమిటని అరోపించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దామోదర్‌రెడ్డి,లింగారెడ్డి,ఎల్లయ్య,శ్రీను,రవి,బాలు,రెడ్యా వార్డు సభ్యులు జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా జెండా పండుగ

### జాతీయ జెండాలు పంపిణి



**నర్సంపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఇంటింటా జెండా పండుగ నిర్వహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటా జాతీయ జెండాలు ఎగురవేయాలని స్థానిక ఎంపిడివో పి.సునిల్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జాతీయ జెండాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని పరిరక్షించేందుకు 77 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా లక్నెపెల్లి గ్రామానికి చెందిన జాతీయ జెండాలను పంచాయతీ కార్యదర్శి అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రాంమూర్తి, ఎంపిపి మోతె కళావతి, జడ్పిటిసి కోమాండ్ల జయ, ఎస్ఐ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**నర్సంపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త**

పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ యువజన కా ంరగెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు మోసం చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానిని చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఖానాపురం మండల యూ్ అధ్యక్షులు శాఖమూరి ముఖేష్, నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మినేని భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రతి ఇంటిపై జాతీయ జేండా ఎగురవెయాలి



**పెద్దవంగర,ఆగష్టు 09,ప్రభాతవార్త**

ప్రతి ఇంటిపై జాతీయ జేండా ఎగురాలని యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంతోపాటు ప్రతి గ్రామంలో ఇంటింటా జాతీయ జేండాలను స్థానిక తహాశీల్ధార్ రమేష్,ఎంపిడివొ వెణుగోపాల్ రెడ్డిలతో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ నాయకత్వంలో జాతీయ పథకాన్ని ఎగురవేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవెయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

## పిల్లలందరి గాంధీ సినిమా చూపించాలి



**పెద్దవంగర,ఆగష్టు 09, ప్రభాతవార్త**

పిల్లలందరి గాంధీ సినిమా చూపించాలని తహాశీల్ధార్ రమేష్ అన్నారు.మంగళవారం మండలంలోని కస్తూర్భ గాంధి బాలికల పాఠశాల విద్యార్థులకు గాంధీ సినిమా తోర్రుర్ వెంకటేశ్వర థియేటర్‌లో చూపించారు.ఈ సందర్భంగా జాతీయ జేండా వజ్రోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సినిమా చూపించి ,జాగ్రత్తగా తీసుకురావలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి,ఎస్ఒ స్రవంతి,పంచాయితీ కార్యదర్శి వెంకన్న,ఎస్సై రియాజ్ పాషా ,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సమస్యల పట్ల స్పందించాలని ఎమ్మెల్యేకు వినతి

**చెన్నారావుపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త**

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏలు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గత కొద్ది రోజులుగా వీఆర్ఏలు సమ్మె కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మండల సమాఖ్య భవన ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే వద్దకు చేరుకొని వీఆర్ఏలు తమ సమస్యలు చెప్పుకున్నారు. సానుకులంగా స్పందించి ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మన్ శీలం రాజు, జనరల్ సెక్రటరి బొల్లపెల్లి రాజశేఖర్, చాగంటి శివకోటి, కోరె శోభారాణి, నిమ్మనబోయిన రమేష్, కృష్ణప్రసాద్, నరేష్, సలీమ్, శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో గూడూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తుడుం నృత్యాల నడుమ పట్టణంలో ర్యాలీ నిర వ్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పలువురు ఆదివాసీ మేధావులు, తుడుందెబ్బ, ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడి ఆదివాసీ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఆదివాసీల ముందు ఉన్న లక్ష్యాల సాధన కోసం, హక్కుల కోసం సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. చింతూరు నుండి ప్రత్యేకంగా రపి ్వంచిన ఆదివాసీ కళాకారులతో కలిసి ఆదివాసీల సాంప్రదాయ వేషధారణతో మహిళలతో సహా పలువురు ఆదివాసీ యువకులు, ఉద్యోగులు, నాయకులు చంద్రుగూడెం కొమురంభీం కాలనీ నుండి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వర్షంలో తడుస్తూ కూడా ఆదివాసీలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, డిటిడిఓ మంకిడి ఎర్రయ్య, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, ఆదివాసీ నాయకులు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బత్తుల శ్రీనివాస్, దారం శ్రీను, అయిలబోయిన వీరయ్య, పూనెం సమ్మయ్య, ముయ్యబోయిన వెంకన్న, దారం స్వామి, పెనుక ప్రభాకర్, తహసిల్దార్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కొమురంభీంకు నివాళులర్పించిన నాయకులు:**

ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు రాజకీయపార్టీల నాయకులు కొమురభీంకు నివాళులర్పించారు. ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహాన్ని ఆదివాసీ సంఘాల నాయకులు పూలతో అలంకరించారు. కాగా జాతీయ జెండాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి గిరిజనమోర్చా రా ష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు కొమురం భీం విగ్రహం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. అదే విధంగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గూడూరులో చేపట్టిన ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, ఆదివాసీ ఎఐసిసి కన్వీనర్ బెల్లయ్యనాయక్‌తో పాటు పలువురు నాయకులు కూడా కొమురంభీం విగ్రహం వద్ద ఆగి పూలు చల్లి నివాళులర్పించారు. ఈ ఇరుపార్టీల నాయకులు ఆదివాసీలకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## రాచరిక పాలనకు చరమగీతం పాడాలి

### పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

అటు కేంద్రంలో, ఇటు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న రాచరిక పాలనను అంతమొందించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని, ప్రజలు అందుకు సిద్ధం కావాలని డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, ఎఐసిసి ఆదివాసీ కన్వీనర్ బెల్లయ్యనాయక్‌లు పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు నిర్వహించుకుంటున్న ఈ వేళ దేశంలో కొనసాగుతున్న అప్రజాస్వామిక పాలనను ఎండగట్టేందుకు కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో చేపడుతున్న 75 రోజుల పాదయాత్రలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రను మంగళవారం గూడూరు నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య కొరకు జరిపిన పోరాటాల్లో వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తమ ప్రాణాలను అర్పించారని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో 54 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ హయాంలోనే దేశం అన్ని రకాలుగా అభివృద్ధిని సాధించిందని, ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఆహార ధాన్యాలను ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి దేశం చేరిందని, రాజీవ్ టెక్నాలజీ మిషన్ ద్వారా ఐటి రంగాన్ని విస్తరింపజేసి ప్రపంచంతో పోటీ పడేంతగా అభివృద్ధిని సాధించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో సర్వతోముఖాభివృద్ధిని సాధించిన భారత దేశంలో ఎనిమిదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాసిందని, ప్రజాస్వామా ్యన్ని విస్మరించిందని, స్వాతంత్ర్య పోరాటం ద్వారా ఎంచుకున్న లక్ష్యాలకు విరుద్ధంగా పని చేస్తున్న తరుణంలో ప్రజల ముందు వీటిని ఎండగట్టే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేపట్టేందుకు అధిష్టానం నిర్ణయించిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షించుకునే దిశగా ప్రజలు ఆలోచించాలని, ప్రజా వ్యతిరేక పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. అంతకు ముందు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, మురళీనాయక్, గూడూరు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, మాదవపెద్ది అమరేందర్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, చిట్టె వెంకటేశ్వర్లు, బుడిగె సతష్‌గౌడ్, ద ్రసునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో జాతీయ జెండాల పంపిణి

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

భారత స్వాతం త్ర్య వజ్రోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా ఇంటింట జాతీయజెండా ఏగురవేయాలని ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో జాతీయ జెండాలను మంగళవారం ఆయా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో పంపిణి చేసారు. ఈమేరకు గూడూరులో తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి భీమానాయక్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణి చేసారు. అదేవిధంగా మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ, హనుమాన్ తండా పంచాయతీల పరిధిలో జెడీ ్ప కోఆప్షన్ సభ్యుడు కాసిం, డిటిడిఓ ఎర్రయ్య, ఎంపిడిఓ విజయలక్ష్మి, సర ్పంచ్ ఈసం సంధ్యల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణి చేసారు. ఇదిలా ఉండగా గూడూరులో పలువురికి బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్ ఆధ్వర్యంలో కూడా జాతీయ జెండాలను పంపిణి చేసారు. ఈ క్రమంలో మండలంలోని గ్రామాలలో నివాసగృహాలపై చాలా వరకు మంగళవారం నుండే జాతీయ జెండాలు రెపరెపలా డుతున్నాయి.



## విఆర్‌ఎల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

ప్రభుత్వ తీరుకు నిరసనగా సమ్మె చేస్తున్న విఆర్‌ఎల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎఐకెఎంఎస్ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, పెనక వెంకన్నలు డిమాండ్ చేసారు. గూడూరులోని తహసిల్ కార్యాలయం ముందు విఆర్‌ఎలు తమ సమ్మెలో భాగంగా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షలు మంగళవారం నాటికి 16వ రోజుకు చేరుకోగా న్యూడెమోక్రసీ, ఎఐకెఎంఎస్, పివైఎల్ నాయకులు శిబిరాన్ని సందర్శించి తమ సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రెవెన్యూ చట్టం ఏర్పాటులో భాగంగా గత కొన్నేళ్లుగా వెట్టి చాకిరీ చేస్తున్న విఆర్‌ఎలను రెగ్యులర్ చేసి పేస్కేలు వర్తింప జేస్తామని సిఎం ఇచ్చిన మాటను నేటి వరకు నిలబెట్టుకోలేకపోవడం భాధాకరమని, వెంటనే విఆర్‌ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, సామ పాపన్న, చందు, వీరన్న, ఎస్‌కె బాబు, ఒస జనార్ధన్‌లతో పాటు విఆర్‌ఎల జెఏసి జిల్లా కోకన్వీనర్ జుంకీలాల్ పాల్గొన్నారు.




## మహాత్మ గాంధీ సినిమాకు విద్యార్థుల తరలింపు

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

భాతర స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రతో కూడిన సినిమాకు గూడూరు నుండి మంగళవారం పలు పాఠశాలల విద్యార్థులను తరలించారు. విద్యార్థులను



తీసుకువెళుతున్న బస్సును తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ సతీష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రదర్శి ంచిన మహాత్మాగాంధీ సినిమా ప్రదర్శనకు మండలంలోని బొల్లెపెల్లి, మదనా పురం, అప్పరాజుపల్లి గ్రామాలకు చెందిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశా లల విద్యార్థులు 98 మందిని గూడూరు నుండి తరలిస్తున్నట్లు తెలిపారు. దశలవారీగా మండలంలోని పాఠశాలల విద్యార్థులను ఈ సినిమా ప్రదర్శన కు తరలించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీ యుల చరిత్రలను విద్యార్థులకు తెలియజెప్పే ప్రయత్నంలో భాగంగానే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి పాల్గొన్నారు.

## గూడూరులో ప్రారంభమైన తీజ్ వేడుకలు

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

బంజారాలకు ప్రీతిపాత్రమైన తీజ్ పండుగ వేడుకలను ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్న ఈ వేడుకల కొరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో వేదిక ఏర్పాటు చేసారు. ప్రారంభ వేడుకలను మంగళవారం ఉత్సాహంగా ప్రారంభించారు. మొదటి రోజు వేడుకలో భాగంగా అవివాహిత బంజార యువతులతో పాకాల వాగు నుండి గంగాజలం బిందెలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. వేదిక వద్ద తీజ్ బుట్టల ఏర్పాటు కొరకు బుట్టలలో గోధుమలను నానబెట్టి అక్కడ ఏర్పాటు చేసిన మంచెపై వాటిని భద్రపరిచారు. తొమ్మిది రోజుల పాటు నిత్య కార్యక్రమాలతో వేడుకలు నిర్వహించి బుట్టల్లోని గోధుమలు మొలకెత్తి ఏపుగా ఎదిగిన తర్వాత చివరి రోజు వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్లి వాగులో నిమజ్జనం చేస్తారు. మొదటిరోజు వేడుకలో ఉత్సవ కమిటి గౌరవాధ్యక్షుడు భరత్‌నాయక్, కార్యదర్శి సురేష్‌నాయక్, బాలునాయక్, వాల్యానంద స్వామి, పూల్య సాధు, భిక్షనాయక్, ఈర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.





# వజ్రోత్సవాలు 14 రోజులు ఘనంగా నిర్వహించాలి

**ఇంటింటికి జాతీయ జెండా ఎగురవేయాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :**
వజ్రోత్సవ కార్యక్రమాలు 14 రోజులు ఘనంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బండారి నిర్మలహరినాథం నేతృత్వంలో 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం జెండాలు పంపిణీ చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచ్ జాతీయ జెండాను స్వీకరించారు. ఈ సందర్భంతా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 9 మండలాలలో జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులను జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేశామన్నారు. మండల స్థాయి అధికారులు జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగువేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో గాంధీ సినిమాను ప్రదర్శింప చేస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులు, హాస్టల్ విద్యార్థులు కస్తూరాబ్ విద్యార్థులు సినిమా చూసేందుకు సిద్దంగా ఉన్నా రన్నారు. జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమంలో ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ఎంపీడీఓ ఇక్బాల్, ఎంపీఓ హనుమంతరావు, కార్యదర్శి సిరంగి మహేం దర్, పాలక మండలి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమమే ఐటీడీఏ లక్ష్యం

**పీవో అంకిత్ ( ఐఏఎస్)**

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
ఆదివాసీల గిరిజనుల అభివృద్ధి, సంక్షేమమే ఐటీడీఏ లక్ష్యమనని పీవో అంకిత్ (ఐఏఎస్) అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ఉద్యో గుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పీవో అంకిత్ ముఖ్య అతిధిగా పాల్గొని కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



అనంతరం ఆదివాసీ నాయకులు కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీఓ అంకిత్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి , సాంప్రదాయాలు అబ్బురపరిచే విధంగా కొనియాడారు. తెలంగాణలో ఎక్కువగా కోయ, నాయకపోడు, కొండరెడ్డి తెగలు నివశిస్తుంటాయని తెలిపారు. ఆదివాసీల విద్యాభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో నాణ్యమైన విద్య,భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని, ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడంతో విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఆదివాసీ గిరిజనుల కోసం వైద్య పరంగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ స్థానిక వైటీసీ నందు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల వ్యవసాయం కోసం గిరివికాస్ ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. అటవీ ఉత్పత్తుల సేకరణ ప్రధాన వృత్తిగా గిరిజనులు ఆర్థికంగా ఎదుగుదలకు సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఉద్యోగవకాశాలు అందిపుచ్చుకొని ఆదివాసీలు ఆర్థికంగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగ సంఘం, తుడుం దెబ్బ నాయకులు మరియు ఏపీఓ వసంతరావు, ఏవో దామోదర్‌స్వామి, ఎస్ఓ రాజ్ కుమార్, ఐటీడీఏలోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ

**వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 09, ప్రభాతవార్త**
మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రాల్లో 75 స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆరూరిరమేష్ తో కలిసి కలెక్టర్ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వజ్రోత్సవ వేడుకల సందర్భంగా 15 రోజుల కార్యక్రమాలను నిన్న హైదరాబాద్‌లో ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా జాతీయ జెండా పంపిణీ కార్యక్ర మంలో జిల్లాలో నిర్వహించామని చెప్పా రు. మిగతా రోజుల కార్యక్రమాల్లో కూడా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. స్వాతంత్రం తేవడం కోసం త్యాగాలు అర్పించిన స్వాతంత్ర సమర యోధులను స్మరించుకోవడం మన బాధ్యత అని కలెక్టర్ అన్నారు.

**ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ**
వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ చేయడం ప్రజలలో దేశభక్తిని పెంపొందించుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అరుణ, మున్సిపల్ కమీషనర్ రవీందర్ పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, తహశీల్దార్ నాగరాజు రైతు బంధు సమితి కన్వీనర్ మోహన్ రావు, ప్రజాప్రతినిధులు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

**డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య**

**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :**
ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్క ఆదివాసీ కృషి చేయాలని డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో అడవి వనరుల హక్కులకు సంబంధించిన సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి దాదాపు 140 దేశాలు పాల్గొని ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవంను నిర్వహించాలని 1994 లో ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని అన్నారు. ఈ దినోత్సవం సందర్భంగా ఆదివాసుల హక్కుల గురించి అవగాహన కల్పించాలని, ఆదివాసీలలో చైతన్యం నింపాలని ఆయన తెలిపారు. ఆర్థికంగాను బలపడి రాజకీయాల్లోను, విద్యలోను మెరుగుపడే విధంగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. మన పూర్వీకులు భూమి కోసం స్వేచ్ఛా స్వతంత్రాల కోసం హక్కుల కోసం పోరాడిన రాజ్ గోండు, బిర్సా ముండా రాణి, దుర్గవతి కొమురం భీం, మద్దిరాంచందు, సోయం గంగులు, గంటం వీర, మల్లు దొర వంటి మహానుభావులు ఎందరో బ్రిటిష్ వారితో, నిజాం రాజులతో పోరాటాలు చేసి హక్కులను సాధించుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఆదివాసులకు అందాల్సిన ఫలాలు విద్య, ఉద్యోగ, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వెనకబడి



అభివృద్దికి ఆమడ దూరంలో నెట్టివేయబడుచున్నామని డా. అప్పయ్య తెలిపారు. నాయక్ పోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ మాట్లాడుతూ 1/70 చట్టం, పిసా చట్టం, అడవి హక్కుల చట్టాలు అమలు చేయకుండా వాటిని పలుసార్లు ఆదివాసీల హక్కులకు భంగం కల్పిస్తూ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా నిర్బంధాలు కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాటాల ద్వారా ఉద్యమించాలని, ఆదివాసీ హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు గట్టమ్మ ప్రధానపూజారులు కొత్త సదయ్య, ఆకుల మొగిలి, అరిగేల సమ్మయ్య, ఆకుల పుల్లయ్య, ఆదివాసీ నాయక్ పోడు రాష్ట్ర మహిళా కార్యదర్శి గంటమోరి భాగ్యలక్ష్మి, జిల్లా కోశాదికారి అరిగెల రమేష్, జిల్లా నాయకులు సంకుర్తుల కళ్యాణ్, చిర్ర మహేందర్, మండపు నరేష్, అచ్చరాజు, ఆకుల రాజు, చిర్ర ముత్తేష్, అరిగెల పూర్ణచందర్, ఆకుల రఘు, కొత్త రవి, కొత్త రవీందర్, కొత్త వెంకటేష్, అరిగెల రవీందర్, తైనేని రాజు పాల్గొన్నారు.

## షర్బత్ పంపిణీ

**-హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర డిప్యూటీ మేయర్**

*మట్టేవాడ, ఆగష్టు 09, ప్రభాతవార్త*

ముస్లీం సోదరులు అతి భక్తిశ్రద్ధలతో జరుపుకునే మొహరాం పండుగ సందర్భంగా మంగళవారం షాదాత్ కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ మహానగరం



24వ డివిజన్‌లోని పాపయ్యపేట చమాన్, ప్రాంతంలో స్థానిక యువజన నాయకుడు సద్దాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాధాత్ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ ముఖనయ అతిథులుగా మాజరై షర్బత్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతూ షాదాత్ పర్వదినం సందర్బంగా సుమారు వెయ్యి మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా షర్బత్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం తూర్పు ఎమ్మెల్యే డిప్యూటీ మేయర్ కలిసి నిజాంపురాలో జరిగిన మొహరాం వేడుకలకు హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, స్థానిక డివిజన్‌కార్పోరేటర్‌ఆకుతోట రామ తేజస్వీ శిరీష్, నవతెలంగాణ వికలాంగుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ అజీమ్, ఇర్ఫాన్, మాన్సూర్, తాహెర్, సలీం, మక్బుల్ పాల్గొన్నారు.

## పోలీసులు సేవా గుణంతో మెలగాలి

**పోలీస్‌స్టేషన్ తనిఖీ, రికార్డుల పరిశీలన**

**నర్సింహులపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త**
పేదలకు సేవలు చేసె గుణంతో పోలీసులు నడుచుకోవాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులు అందచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి, మొక్కలను నాటి నిరుపేదలకు నిత్యవసర సరుకులతోపాటు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సాంకేతిక విధానం పట్ల పోలీసులు పూర్తిస్థాయి అవగాహణ కలిగి ఉండాలన్నారు. సత్వర నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. విధి నిర్వాహాణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు ఎర్రచెక్క తండాను దత్తత తీసుకున్న ఎస్సై మంగిలాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పీ రఘు, సిఐ సత్యనారాయణ, నెల్లికుదురు ఎస్సై పత్తిపాక జితేందర్‌లతోపాటు చిన్నగూడురు ఎస్సై పాల్గొన్నారు.

